


'రాజముద్ర' తెలుగు దినపత్రికలో
ప్రకటనల కోసం సంప్రదించగలరు
సెల్ : 9182 474 575

www.rajamudranews.com
అక్షర **రాజముద్ర**
ప్రతి అక్షరం - ప్రజల కోసం | తెలుగు దిన పత్రిక
AKSHARA RAJAAMUDHRA
RNI No: TELTEL/2024/86684

**విలేకరులు కావలెను**

'రాజముద్ర' తెలుగు దినపత్రికలో పని చేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. తెలుగు భాషలో ప్రావీణ్యం, ప్రజా సమస్యలపై పోరాట స్ఫూర్తి, సమస్యలపై గళమెత్తగల వ్యక్తిత్వం, కలంతో ప్రశ్నించే ధైర్యం ఉన్నవారికి ఆహ్వానం పలుకుతోంది.

సంప్రదించాల్సిన చిరునామా..

సెల్ : 9182 474 575

| మేడ్చల్-మల్కాజ్‌గిరి | గురువారం | 18.12.2025 | సంపుటి : 2 | సంచిక :313 | పేజీలు : 8 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| MEDCHAL-MALKAJGIRI | Thursday | 18.12.2025 | volume : 2 | Issue : 313 | Pages : 8 | Cost : 2/- |

# ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లను తోసిపుచ్చిన స్పీకర్

**ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఐదుగురు ఎమ్మెల్యేలపై వేటుకు నిరాకరణ**

**మహిపాల్‌రెడ్డి, ప్రకాశ్‌గౌడ్, తెల్లం వెంకట్‌రావు, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, గాంధీకి ఊరట**

**ఇంకా తేలని మరో ఐదుగురు ఎమ్మెల్యేల భవిత**

**స్పీకర్ నిర్ణయాన్ని తప్పుబట్టిన బీఆర్ఎస్.. హైకోర్టుకు వెళ్తామని ప్రకటన**



హైదరాబాద్: పార్టీ ఫిరాయింపుల అంశంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సంచలన నిర్ణయం ప్రకటించారు. ఐదుగురు ఎమ్మెల్యేలపై దాఖలైన అనర్హత పిటిషన్లను డిస్మిస్ -మిగతా 2 లో..



## ఢిల్లీ కాలుష్యంపై మరోమారు సుప్రీం సీరియస్

**టోల్ ప్లాజాలు మూసేయాలని ఆదేశం**

న్యూఢిల్లీ, డిసెంబర్ 17 : దేశ రాజధాని ఢిల్లీని కాలుష్యం ముప్పు తిప్పలు పెడుతోంది. స్వచ్ఛమైన గాలి లేక నరకయాతన పడుతున్నారు. బయటకు -మిగతా 2 లో..

# అసెంబ్లీ సాక్షిగా ప్రజాస్వామ్యం ఖూనీ

**ఫిరాయింపు ఎమ్మెల్యేల తీర్పుపై కేటీఆర్**

**రాజ్యాంగాన్ని తుంగలో తొక్కారన్న హరీష్ రావు**



హైదరాబాద్, డిసెంబర్ 17 : ఐదుగురు ఫిరాయింపు ఎమ్మెల్యేలపై స్పీకర్ గడ్డం ప్రసాద్ ఇచ్చిన తీర్పును బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. అసెంబ్లీ సాక్షిగా ఇవాళ ప్రజాస్వామ్యాన్ని కాంగ్రెస్ పార్టీ నిలువునా ఖూనీ చేసిందని విమర్శించారు. దేశ అత్యున్నత న్యాయస్థానాల పైనే కాదు.. చివరికి రాజ్యాంగంపై కూడా రాహుల్ గాంధీకి ఏమాత్రం గౌరవం లేదని మరోసారి తేలిపోయిందని అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఇంటికి వెళ్లి మరీ -మిగతా 2 లో..



## జిహెచ్ఎంసి వార్డుల డీలిమిటేషన్

**గడువును 19 వరకు పొడిగించిన హైకోర్టు**

**జనాభా సంఖ్య, మ్యాపులను డొమైన్‌లో ఉంచాలని ఆదేశం**

హైదరాబాద్, డిసెంబర్ 17 : గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జీహెచ్ఎంసీ వార్డుల డీలిమిటేషన్ ప్రక్రియపై తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. డిసెంబర్ 17తో ముగిసే అభ్యంతరాల సమర్పణ గడువును మరో రెండు రోజులు అంటే డిసెంబర్ 19 వరకు పొడిగిస్తూ ఆదేశించింది. పిటిషనర్ల న్యాయవాదులు మూడు రోజులు పొడిగించాలని కోరగా, డెడ్‌లైన్ -మిగతా 2 లో..

# హస్తానిదే పైచేయి

**పల్లె పోరులో మెజార్టీ స్థానాలు కైవసం చేసుకున్న అధికార పార్టీ**

**మూడు విడతల్లో కలిపి 7,135 సర్పంచ్ స్థానాల్లో విజయం**

**3,508 స్థానాల్లో విజయంతో రెండో స్థానంలో ప్రతిపక్ష బీఆర్ఎస్**

**గతం కంటే భారీగా ప్రాతినిధ్యం పెంచుకున్నామనే జోష్‌లో బీజేపీ**

**మొత్తంగా మూడు పార్టీల్లోనూ ఫలితాలపై సంతృప్తి**

| | |
|---|---|
| కాంగ్రెస్- | 7135 |
| బీఆర్ఎస్ - | 3,508 |
| బీజేపీ - | 674 |
| స్వతంత్రులు- | 1385 |



02

మూడో విడత పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ జోరు కొనసాగించింది. మరోవైపు ప్రధాన ప్రతిపక్షంలో హుషారు రేకెత్తించేలా గ్రామీణ ఓటరు తీర్పు ఇచ్చాడు. ఇంకోవైపు బీజేపీలోనూ ఈ ఎన్నికలు జోష్ పెంచాయి. మెజారిటీ సర్పంచ్ స్థానాలు కైవసం చేసుకుని అధికార పార్టీ అగ్రస్థానంలో నిలవగా, బీఆర్ఎస్, బీజేపీలు ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. అయితే స్వతంత్ర అభ్యర్థులు సైతం ఈసారి గణనీయ సంఖ్యలో విజయం సాధించడం గమనార్హం. మొత్తంగా అన్ని రాజకీయ పార్టీలు తాము బలపరిచిన అభ్యర్థులు పెద్ద సంఖ్యలో విజయం సాధించడంపై సంతృప్తి వ్యక్తం చేస్తుండడం గమనార్హం.



# ఢిల్లీలోనే సీఎం రేవంత్ మకాం

**అక్కడే ఉండడంతో రాజకీయంగా చర్చలు**

హైదరాబాద్, డిసెంబర్ 17 : తెలంగాణ సీఎం రేవంత్ హస్తినలో మూడు రోజుల నుంచి మకాం వేశారు. ముఖ్యమంత్రి ఢిల్లీ వెళ్ళడం కొత్తకాదు, పార్టీ పెద్దలు, కేంద్ర మంత్రుల్ని కలవడమూ కొత్త కాదు.. మరి ఇప్పుడే ఎందుకు ప్రత్యేకంగా అక్కడే ఉ ండిపోవడంపై సర్వత్రా చర్చ సాగుతోంది. ఫుట్‌బాల్ స్టార్ మెస్సీ హైదరాబాద్ టూర్ ముగిసిన వెంటనే సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటనకు వెళ్ళిపోయారు. మ్యాచ్ చూడ్డానికి వచ్చిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీతో కలిసి ఉప్పల్ స్టేడియం నుంచే నేరుగా ఢిల్లీ వెళ్ళిపోయారు. ఓట్‌చోరీ అంటూ 14న అక్కడ రామ్ లీలా మైదానంలో పార్టీ నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. పార్టీ ముఖ్యులతో -మిగతా 2 లో..


## ప్రధాని నరేంద్ర మోదీకి అరుదైన గౌరవం

**ఇథియోపియా దేశ అత్యున్నత పురస్కారం ప్రదానం**



న్యూఢిల్లీ, డిసెంబర్ 17 : భారత ప్రధాని నరేంద్ర మోదీకి ఇథియోపియా దేశ అత్యున్నత పురస్కారం వరించింది. అదిస్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్‌లో మంగళవారం జరిగిన ఓ కార్యక్రమంలో ఆ దేశ ప్రధాని డాక్టర్ అబి అహ్మద్ అలీ.. 'ది గ్రేట్ ఆనర్ ఆఫ్ నిషాన్ ఆఫ్ ఇథియోపియా' అవార్డుతో మోదీని సత్కరించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ స్పందిస్తూ.. భారతీయులందరి తరఫునా ఈ అవార్డు స్వీకరిస్తున్నానన్నారు. భారత్–ఇథియోపియా బంధాలను పటిష్ఠం చేసేందుకు సహకరించిన ఎందరో భారతీయులకు ఇది గుర్తింపు అభివర్ణించిన మోదీ.. ఆ దేశ ప్రధాని అబీ అహ్మద్ అలీకి కృతజ్ఞతలు తెలిపారు. మోదీ.. తన మిగతా 2 లో

## శీతాకాల విడిది కోసం హైదరాబాద్ చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము



హైదరాబాద్: శీతాకాలం విడిది కోసం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము హైదరాబాద్ చేరుకున్నారు. హకీంపేటలోని ఎయిర్‌ఫోర్స్ శిక్షణ కేంద్రానికి ప్రత్యేక విమానం ద్వారా చేరుకున్న ఆమెకు తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, సీతక్క తదితరులు స్వాగతం పలికారు. 18న నిలయంలో విశ్రాంతి తీసుకుంటారు. 19న రామోజీ ఫిల్మ్‌సిటీలో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాలకు హాజరవుతారు. 20న గచ్చిబౌలిలో బ్రహ్మకుమారీస్ శాంతిసరోవర్ సంస్థ నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో పాల్గొంటారు. 21న నిలయంలో నిర్వహించే పౌరుల భేటీ, ఎట్ హోమ్‌లో పాల్గొంటారు. 22న సాయంత్రం ప్రత్యేక విమానంలో దిల్లీకి బయలుదేరుతారు.



03

## రాజేంద్రనగర్‌లో హైకోర్టు భవన నిర్మాణం

**పనుల పురోగతిని పరిశీలించిన స్పెషల్ చీఫ్ సెక్రటరీ**

## అమెరికా ఫోన్‌లో ఏముంది?

**ప్రభాకర్‌రావుకు సిట్ సూటి ప్రశ్న!**

హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసులో స్పెషల్ ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు సిట్ విచారణ ఆరో రోజుకు చేరుకుంది. జూబ్లీహిల్స్‌లోని సిట్ (స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్) సిట్ కార్యాలయంలో ఆయన విచారణ కొనసాగుతోంది. గత ఐదు రోజులుగా విచారణలో నోరు మెదపని ప్రభాకర్ రావు ఆరో రోజు కూడా సిట్ ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలు ఇవ్వకుండా మాటలు దాటవేస్తూ అధికారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఈ తరుణంలో.. సిట్ అధికారులు ప్రభాకర్ రావు కదలికలపై సీసీ కెమెరా నిఘా పెట్టారు. ప్రముఖుల ఫోన్ -మిగతా 2 లో..



## జర్మనీలో రాహుల్ పర్యటన

- మ్యూనిచ్‌లో బిఎండబ్ల్యూ ప్లాంట్ సందర్శన
- తయారీరంగం బలోపేతంపై దృష్టి పెట్టాలని సూచన

జర్మనీలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పర్యటన బిజీబిజీగా సాగుతోంది. ఈ పర్యటనలో భాగంగా మ్యూనిచ్‌లోని బీఎండబ్ల్యూ ప్లాంట్‌ను రాహుల్ గాంధీ సందర్శించారు. అందులోని తాజా మోడల్ కార్లు, ఎలక్ట్రిక్ బైక్‌లు.. ఎం సీరిస్, బీఎండబ్ల్యూ ఐఎస్3, రూల్స్ రాయిస్ తదితర వాహనాలను ఆయన పరిశీలించారు.



06



## ప్రధాని నరేంద్ర మోదీకి అరుదైన గౌరవం

(మొదటిపేజీ తరువాయి)

తొలి ద్వైపాక్షిక పర్యటనలో భాగంగా ఇథియోపియా రాజధాని అదిస్ అబాబా చేరుకున్నారు. అంతకముందు.. విమానాశ్రయంలో ఆయనకు అబీ అహ్మద్ అలీ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇరు దేశాల ప్రధానుల మధ్య పరస్పర ప్రయోజనకర విస్తృత స్థాయి ద్వైపాక్షిక చర్చలు జరిగాయి. థియోపియాకు వెళ్లడానికి ముందు జోర్డాన్ దేశంలో పర్యటించారు మోదీ. ఆ దేశ రాజధాని అమ్మాన్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్నారు. రానున్న ఐదేళ్లలో భారత్–జోర్డాన్ ద్వైపాక్షిక వాణిజ్య బంధాన్ని రెట్టింపు చేసి 500 కోట్ల డాలర్ల స్థాయికి చేరుకునేలా ప్రయత్నం చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. భారతదేశ ఆర్థికాభివృద్ధిలో భాగస్వామ్యం వహించి లబ్ది పొందాలని ఆ దేశ వాణిజ్య సంస్థలను కోరారు మోదీ. ఈ కార్యక్రమంలో ఆ దేశ యువరాజు హుసేన్ సహా వాణిజ్య, పరిశ్రమల శాఖల విభాగాధిపతులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లను తోసిపుచ్చిన స్పీకర్

(మొదటిపేజీ తరువాయి)



చేశారు. బీఆర్ ఎస్ నుంచి అసెంబ్లీకి ఎన్నికై పార్టీ ఫిరాయింపులకు పాల్పడ్డారంటూ మొత్తం పదిమంది ఎమ్మెల్యేలపై బీఆర్ఎస్ అనర్హత పిటిషన్లు దాఖలు చేయగా.. స్పీకర్ బుధవారం ఐదుగురి పిటిషన్లపై తీర్పు వెలువరించారు. బీఆర్ఎస్ నుంచి స్వచ్ఛందంగా వైదొలిగినట్లు ఆ పార్టీ దాఖలు చేసిన అనర్హత పిటిషన్లను కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీచేశారు. స్పీకర్ ఉత్తర్వులను శాసనసభ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తున్నట్లు అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వి.నర్సింహాచార్యులు ఒక ప్రకటన విడుదల చేశారు. దీంతో పార్టీ మారినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలు డాక్టర్ తెల్లం వెంకట్‌రావు, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, ప్రకాశ్‌గౌడ్, గూడెం మహిపాల్‌రెడ్డి, అరికెపూడి గాంధీకి ఊరట లభించినట్లయింది. మరో ఐదుగురు ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, సంజయ్ కుమార్, కాలె యాదయ్యపై బీఆర్ఎస్ దాఖలు చేసిన పిటిషన్లపై స్పీకర్ ఎప్పటి లోగా నిర్ణయం తీసుకుంటారనే అంశంపై సస్పెన్స్ నెలకొంది. రాజ్యాంగంలోని పదో షెడ్యూల్ నియమావళిని అనుసరించి డాక్టర్ తెల్లం వెంకట్‌రావు (భద్రాచలం)పై బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ స్పీకర్ ఎదుట అనర్హత పిటిషన్ దాఖలు చేశారు. అదే తరహాలో బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి (గద్వాల)పై పల్లా రాజేశ్వర్‌రెడ్డిబీ ప్రకాశ్‌గౌడ్ (రాజేంద్రనగర్), అరికెపూడి గాంధీ (శేరిలింగంపల్లి)పై కల్వకుంట్ల సంజయ్‌బీ గూడెం మహిపాల్‌రెడ్డి (పటాన్‌చెరు)పై చింత ప్రభాకర్ పిటిషన్లు దాఖలు చేశారు. స్పీకర్ చైర్మన్‌గా ఏర్పడిన ట్రిబ్యునల్ ఈ పిటిషన్లపై విచారణ జరిపింది. ఇరు పక్షాలకు వాదన వినిపించేందుకు తగిన సమయం, అవకాశాలు ఇచ్చినట్లు స్పీకర్ ప్రకటించారు. రాజ్యాంగంలోని పదో షెడ్యూలు, శాసనసభ (ఫిరాయింపుల ఆధారంగా అనర్హత)–1986 నిబంధనల మేరకు విచారణ జరిపినట్లు తెలిపారు.

### ట్రిబ్యునల్ చైర్మన్‌గా స్పీకర్ విఫలం

తాము దాఖలు చేసిన అనర్హత పిటిషన్లను స్పీకర్ డిస్మిస్ చేయడాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద, డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తప్పుబట్టారు. ట్రిబ్యునల్ చైర్మన్‌గా స్పీకర్ నిర్ణయాన్ని తమ పార్టీ వ్యతిరేకిస్తోందని కేపీ వివేకానంద అన్నారు. ఎమ్మెల్యేలు పార్టీ మారినా ఏమీ కాదని గతంలో సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలను స్పీకర్ నిర్ణయం బలపరిచేదిగా ఉందని చెప్పారు. కాంగ్రెస్ కార్యకలాపాల్లో బహిరంగంగా పాల్గొంటున్న ఫిరాయింపు ఎమ్మెల్యేల పట్ల స్పీకర్ నిర్ణయంపై బీఆర్ఎస్ న్యాయపోరాటం చేస్తుందన్నారు. తాము మరో ఐదుగురు ఎమ్మెల్యేలపై దాఖలు చేసిన పిటిషన్లపై స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చెప్పడం లేదన్నారు. స్పీకర్ నోటీసులకు ఇప్పటివరకు స్పందించని దానం నాగేందర్, కడియం శ్రీహరిని వెంటనే అనర్హులుగా ప్రకటించాలని పేర్కొన్నారు. తాము దాఖలు చేసిన పిటిషన్లను ఏ ప్రాతిపదికన డిస్మిస్ చేశారో వెల్లడించాలని కోరినా స్పీకర్ స్పందించడం లేదన్నారు. సుప్రీంకోర్టు విధించిన గడువును దృష్టిలో పెట్టుకుని అనర్హత పిటిషన్లపై స్పీకర్ వెలువరించిన నిర్ణయం తూతూ మంత్రంగా ఉందని, దీనిపై తాము హైకోర్టును ఆశ్రయిస్తామని తెలిపారు. జూబ్లీహిల్స్ ప్యాలెస్ నుంచి అందిన ఆదేశాలనే స్పీకర్ నిర్ణయంగా వెలువరించారని కల్వకుంట్ల సంజయ్ విమర్శించారు. స్పీకర్ నిర్ణయంపై న్యాయపోరాటంతోనే తమకు న్యాయం జరుగుతుందని ఆ బీఆర్ఎస్ చెబుతోంది.

### స్పీకర్ నోటీసులకు కడియం సమాధానం

స్పీకర్ గడ్డం ప్రసాద్ ఇచ్చిన నోటీసులకు స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పందించారు. తాను బీఆర్ఎస్ పార్టీ సభ్యునిగానే ఉన్నానని, తాను కాంగ్రెస్ సభ్యత్వం తీసుకోలేదని స్పీకర్‌కు లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు. ఆయన ఇచ్చిన సమాధానాన్ని స్పీకర్ ఎదుట అనర్హత పిటిషన్ దాఖలు చేసిన కేపీ వివేకానందకు అందజేశారు. కడియం ఇచ్చిన సమాధానాలపై ఈ నెల 19లోగా అభ్యంతరాలు ఉంటే వ్యక్తం చేయాలని స్పీకర్ గడువు విధించినట్లు సమాచారం. కడియంపై విచారణకు సంబంధించిన ప్రక్రియ కొనసాగుతోందని చెప్పేందుకు చివరి నిమిషంలో ఆయన సమాధానాన్ని అందజేశారని బీఆర్ఎస్ ఆరోపించింది. పార్టీ ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న మరో ముగ్గురు ఎమ్మెల్యేలపై దాఖలైన పిటిషన్లపై స్పీకర్ గురువారం నిర్ణయం ప్రకటించే అవకాశముంది. పోచారం శ్రీనివాస్‌రెడ్డి, కాలె యాదయ్య, డాక్టర్ సంజయ్ (జగిత్యాల)పై దాఖలైన పిటిషన్లపై విచారణ ఇదివరకే పూర్తయింది. ఈ నేపథ్యంలో గురువారం ఆ ముగ్గురిపై దాఖలైన పిటిషన్లపై నిర్ణయం ప్రకటించే అవకాశముంది.

# ఢిల్లీలోనే సీఎం రేవంత్ మకాం

(మొదటిపేజీ తరువాయి)

కూడా భేటీ అయ్యారు. ఇక మంగళవారంనాడు సోనియాగాంధీ, ఇద్దరు కేంద్ర మంత్రులతో కూడా సమావేశమయ్యారు. అంతవరకు బాగానే ఉన్నా? సీఎం ఇన్ని రోజులు ఢిల్లీలో ఉండటం మీదనే రకరకాల అనుమానాలు, చర్చలు వస్తున్నాయి. వాస్తవానికి సోమవారం ఉదయమే ఆయన హైదరాబాద్ తిరిగి వస్తారని అంతా భావించారు. అలా కాకుండా మూడు రోజులు ఢిల్లీలో మకాం వేశారంటే?ఏదో జరిగిపోతోందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. అయితే రాహుల్ కూడా అక్కడ లేడు. ఆయన జర్మనీ పర్యటనకు వెళ్లారు. సీఎం ఢిల్లీ టూర్‌కు ముందే మాట్లాడిన పీసీసీ అధ్యక్షుడు మహేష్‌గౌడ్ క్యాబినెట్ పునర్ వ్యవస్థీకరణకు కసరత్తు జరుగుతోందని ప్రకటించారు. దీంతో ఆ విషయమై సీరియస్‌గా వర్కౌట్ చేయడం కోసమే ముఖ్యమంత్రి ఇన్నాళ్ళు ఢిల్లీలో ఉన్నారా అన్నది కూడా అనుమానమే. ఇదే అయితే రాహుల్ ఉంటేనే ఇది ముందుకు సాగుతుంది. అదే సమయంలో మరిన్ని అనుమానాలు కూడా ఉన్నాయి . హైదరాబాద్ రవీంద్రభారతిలో సోమవారం నాడు దివంగత గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహావిష్కరణ జరిగింది. ఆ కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి వస్తున్నట్టు చెప్పారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం మూడు గంటల దాకా ఇదే మాట వినిపించింది. ఎస్పీ బాలు విగ్రహాన్ని సీఎం ఆవిష్కరిస్తారని అనుకున్నా కానీ జరగలేదు. రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, తెలంగాణ



బీజేపీ అధ్యక్షుడు రామచందర్‌రావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ క్రమంలో సీఎం రాకపోవడానికి.. ఢిల్లీ మీటింగ్స్‌కు మించిన ప్రత్యేక కారణాలు వేరే ఉన్నాయా అన్న అనుమానాలు వస్తున్నాయి. ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహాన్ని రవీంద్రభారతిలో పెట్టడాన్ని వ్యతిరేకించారు కొందరు తెలంగాణ కవులు. రాష్ట్ర గీతంగా ఉన్న జయ జయ జయహే తెలంగాణ పాటను అప్పట్లో పాడటానికి ఎస్పీబీ నిరాకరించారని, అలాంటి గాయకుడి విగ్రహం ఇక్కడ ఎందుకంటూ.. పృథ్వీ లాంటి తెలంగాణా ఉద్యమకారులు అభ్యంతరం చెప్పారు. ఇది మెల్లిగా పెరిగి వివాదాస్పద స్థాయికి చేరుకుంది. అందుకే ఢిల్లీలో ఉన్న సీఎం రేవంత్ విగ్రహావిష్కరణకు డుమ్మా కొట్టారన్నది కొందరి విశ్లేషణ. రాష్ట్ర ప్రభుత్వం తరఫున మంత్రి శ్రీధర్ బాబును పంపించి తాను మాత్రం కావాలనే ఢిల్లీలో పార్టీ పెద్దలు, కేంద్ర మంత్రులతో షెడ్యూల్ పెట్టుకున్నారని అనుమానించే వాళ్ళు సైతం ఉన్నారు. మంగళవారంనాడు ఢిల్లీలో బిజీ షెడ్యూల్‌లోనే ఉన్నారు సీఎం. పార్టీ పెద్ద సోనియాగాంధీతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ని కలిసి రాష్ట్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకు సహకరించమని విజ్ఞప్తి చేశారు. మొత్తం 105 స్కూల్స్ పెట్టాలనుకుంటున్నందున వీటి కోసం తీసుకునే రుణాలను ఎఫ్ఆర్బీఎం నుంచి మినహాయించాలని నిర్మలను కోరారు సీఎం. తర్వాత కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కలిసి రాష్ట్రంలో ఐఐఎం ఏర్పాటుకు కావాల్సిన 200 ఎకరాల భూమిని గుర్తించామని చెప్పారు. అనుమతులు మంజూరు చేస్తే అవసరమైన వసతులు కల్పిస్తామని కూడా వివరించారు. ఇకపోతే బుధవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్‌కు వచ్చారు. ఆమెకు డిప్యూటి సిఎం భట్టి స్వాగతం పలికారు. షెడ్యూల్ ప్రకారం సిఎం రేవంత్ రెడ్డి స్వాగతించాలి. కానీ ఢిల్లీలోనే ఉండిపోవడంతో రాలేకపోయారు. ఎవరి అనుమానాలు ఎలా ఉన్నా.. ఈ మూడ్రోజులు అక్కడే ఎందుకు మకాం వేశారన్న దానిపై అనుమానాలు కలుగుతూనే ఉన్నాయి.

## అసెంబ్లీ సాక్షిగా ప్రజాస్వామ్యం ఖూనీ

(మొదటిపేజీ తరువాయి)

సీఎం రేవంత్ పార్టీ ఫిరాయింపులకు తెరతీసిన నాటి నుంచి నేటి స్పీకర్ నిర్ణయం వరకూ కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని అడుగడుగునా అపహాస్యం చేస్తూనే ఉందని కేటీఆర్ విమర్శించారు. అభివృద్ధి కోసం పార్టీ మారినట్టు సాక్షాత్తు ఫిరాయింపు ఎమ్మెల్యేలే అనేక సార్లు ప్రకటించినా వారిని కాపాడటం రాహుల్ రెండు నాల్కల ధోరణికి నిదర్శనమని అన్నారు. కేవలం ఫోటోలకు ఫోజులిచ్చేందుకు చేతిలో రాజ్యాంగాన్ని పట్టుకుని తిరిగితే సరిపోదని.. తండ్రి చేసిన చట్టాన్నే గౌరవించలేని అసమర్థ నాయకుడిగా రాహుల్ గాంధీ చరిత్రలో మిగిలిపోతారని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెండేళ్ల పాలనా వైఫల్యాలపై పంచాయతీ ఎన్నికల్లో పల్లెపల్లెనా వెల్లువెత్తుతున్న ప్రజావ్యతిరేకతకు భయపడే కాంగ్రెస్ పార్టీ బై ఎలక్షన్స్ అంటే జంకుతోందని కేటీఆర్ అన్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై చర్య తీసుకోకుండా వెనకడుగు వేయడానికి ప్రధాన కారణం ఇదేనని తెలంగాణ సమాజానికి స్పష్టంగా అర్థమైపోయిందని విమర్శించారు. గోడ దూకిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను తాత్కాలికంగా కాపాడినట్టు కాంగ్రెస్ అనుకున్నా.. ప్రజాక్షేత్రంలో వారిని ఎమ్మెల్యే పదవికి అనర్హులుగా ఆయా నియోజకవర్గాల ప్రజలు ఎప్పుడో ప్రకటించేశారని తెలిపారు. ఈ వ్యవహారంపై మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో రాజ్యాంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తుంగలో తొక్కారని ఆరోపించారు. సేవ్ ది కానిస్టిట్యూషన్ అంటూ రాహుల్ గాంధీ ఢిల్లీలో ఉపన్యాసాలు ఇస్తారని.. కానీ ఆచరణలో మాత్రం ఆ నినాదం మాటలకే పరిమితమైందని ఆరోపించారు. ఆచరణలో రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ప్రజలు స్పష్టంగా గమనిస్తున్నారని చెప్పారు. ప్రజాస్వామ్య సూత్రాలను తీవ్రంగా దెబ్బతీసిన ఈ ఘటనలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడింది. పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో రాజ్యాంగం స్పష్టంగా నిర్దేశించిన యాంటీ–డిఫెక్షన్ నియమాలను పూర్తిగా పక్కన పెట్టి.. అధికార పార్టీకి అనుకూలంగా నిర్ణయం తీసుకోవడం. ఇది రాజ్యాంగాన్ని కాలరాయడమే. ఇది ఎంతో సిగ్గుచేటు.

ప్రజాస్వామ్యానికి చెరగని మచ్చ అని అన్నారు. స్పీకర్ తీసుకున్న నిర్ణయం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అని మాజీ ఎంపి వినోద్ కుమార్ అన్నారు. స్వయంగా ఎమ్మెల్యేలు నియోజకవర్గంలో అభివృద్ధి కోసం పార్టీ మారినట్లు చెప్పారు. కానీ ఇవాళ స్పీకర్ మాత్రం పార్టీ మారలేదు అని చెప్పడం ఎంత వరకు కరెక్ట్. 10వ షెడ్యూల్‌లో రాజ్యాంగ సవరణ చేయాలి. పార్లమెంట్‌లో వెంటనే పార్టీ ఫిరాయింపులపై ప్రత్యేక చట్టం చేయాలని డిమాండ్ చేశారు.

## జిహెచ్ఎంసి వార్డుల డీలిమిటేషన్

(మొదటిపేజీ తరువాయి)

దగ్గరపడటంతో రెండు రోజులు సరిపోతాయని హైకోర్టు పేర్కొంది. అదనంగా, వార్డుల వారీగా జనాభా సంఖ్యతో పాటు మ్యాప్‌లను 24 గంటల్లోపు పబ్లిక్ డొమైన్‌లో ఉంచాలని జీహెచ్ఎంసీకి ఆదేశించింది. ఇది ప్రజలు అభ్యంతరాలు సమర్పించడానికి సహాయపడుతుందని కోర్టు అభిప్రాయపడింది. సెన్సస్ కమిషనర్ ఇచ్చిన డిసెంబర్ 31 డెడ్‌లైన్ గురించి అడ్వకేట్ జనరల్ వాదనలు వినిపించారు. జీహెచ్ఎంసీ పరిధిని విస్తరించి 150 నుంచి 300 వార్డులకు పెంచుతూ డిసెంబర్ 9న ప్రాథమిక నోటిఫికేషన్ జారీ అయింది. దీనిపై వెల్లువలా అభ్యంతరాలు వస్తున్న నేపథ్యంలో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. ప్రక్రియలో పారదర్శకత లేకపోవడం, సరిహద్దులు అశాస్త్రీయంగా ఉండటం వంటి ఆరోపణలు ఉన్నాయి. ఈ ఆదేశాలతో డీలిమిటేషన్ ప్రక్రియ మరింత పారదర్శకంగా సాగే అవకాశం ఉంది. ప్రజలు తమ అభ్యంతరాలు సమర్పించుకోవడానికి అదనపు సమయం లభించింది. ముఖ్యంగా అసెంబ్లీ నియోజకవర్గాలు, పార్లమెంట్ స్థానాలు, మున్సిపల్ వార్డులు వంటి ఎన్నికల యూనిట్ల సరిహద్దులను జనాభా మార్పుల ఆధారంగా సర్దుబాటు చేయడం చేస్తారు. జనాభా పెరిగితే లేదా తగ్గితే, ప్రతి ఎన్నికల ప్రాంతంలో ఓటర్ల సంఖ్య సమానంగా ఉండేలా చూడటం,ఒక వార్డులో జనాభా చాలా పెరిగితే, దాన్ని రెండు వార్డులుగా విభజించి సరిహద్దులు మార్చడం చేస్తారు.



# కాంగ్రెస్‌దే ఆధిక్యం



(మొదటిపేజీ తరువాయి)

ఎన్నికలు జరిగిన పంచాయతీల్లో మూడో వంతు స్థానాల్లో తాము బలపరిచిన అభ్యర్థులు సర్పంచ్‌లుగా విజయం సాధించడం.. ప్రభుత్వ పనితీరుపై, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజల నుంచి వచ్చిన స్పందనగా అధికార పార్టీ నాయకులు అభివర్ణిస్తున్నారు. ఈ విజయం తమ బాధ్యతను మరింత పెంచిందని చెబుతున్నారు. అయితే అధికార పార్టీ అరాచకాలు, అధికార దుర్వినియోగాన్ని తట్టుకుని తాము బలపరిచిన అభ్యర్థులు గణనీయమైన స్థానాల్లో విజయం సాధించారని, ఇది ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకతను తెలియచేస్తోందని విపక్ష బీఆర్ఎస్ పార్టీ నాయకులు వ్యాఖ్యానిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో తమ పార్టీ మరింత జోరు కొనసాగిస్తుందని విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. ఇక తొలిసారిగా వందల సంఖ్యలో పంచాయతీల్లో పాగా వేయడంపై బీజేపీ సంతృప్తి వ్యక్తం చేస్తోంది. అదే సమయంలో మరిన్ని స్థానాలు గెలిస్తే బావుండునన్న అభిప్రాయం కొందరు నేతలు వ్యక్తం చేస్తున్నారు.

### 1205 పంచాయతీలు ఏకగ్రీవం

రాష్ట్ర వ్యాప్తంగా మూడు విడతల్లో 12,728 గ్రామపంచాయతీలకు గాను ఏకగ్రీవాలు 1205 పంచాయతీలు, నామినేషన్లు వేయని పంచాయతీలు 21, కోర్టు స్టేలతో ఎన్నికలు జరగని 5 స్థానాలను మినహాయిస్తే 11,497 గ్రామాలకు ఎన్నికలు జరిగాయి. ఇందులో అధికార కాంగ్రెస్ పార్టీ మద్దతునిచ్చిన అభ్యర్థులు 7135 పంచాయతీల్లో విజయం సాధించారు. ఇక ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ మద్దతిచ్చిన అభ్యర్థులు 3508 పంచాయతీల్లో గెలుపొందగా, బీజేపీ దాదాపు 674 గ్రామాల్లో పాగా వేసింది. ఇలావుండగా.. ఈ ఎన్నికల్లో స్వతంత్రులు, లెఫ్ట్ పార్టీల అభ్యర్థులు తమ సత్తా చాటారు. మూడు ప్రధాన రాజకీయ పార్టీలను ధీటుగా ఎదుర్కొని 1385 స్థానాల్లో విజయ కేతనం ఎగురవేశారు.

## ఢిల్లీ కాలుష్యంపై మరోమారు సుప్రీం సీరియస్

(మొదటిపేజీ తరువాయి)

రావాలంటేనే హడలెత్తిపోతున్నారు. నగర వాసులు ఆందోళనలు చేపడుతున్నారు. ఇంకోవైపు పార్లమెంట్ వేదికగా విపక్ష నాయకులు కూడా పోరాటం చేస్తున్నారు. అయినా కూడా సమస్యకు పరిష్కారం దొరకడం లేదు. తాజాగా ఈ వ్యవహారంపై దేశ సర్వోన్నత న్యాయస్థానం కూడా సీరియస్ అయింది. కాలుష్యాన్ని నియంత్రించడానికి అధికారులు ఇప్పటి వరకు తీసుకున్న చర్యలు పూర్తిగా విఫలమయ్యాయంటూ మందలించింది. టోల్ ప్లాజాల దగ్గర ట్రాఫిక్ రద్దీ, పెరుగుతున్న వాయు కాలుష్యానికి తీవ్రమైన ఆందోళన కలిగించే అంశాలుగా పేర్కొంది. తక్షణమే టోల్ ప్లాజాలను మూసేయాలని ఆదేశించింది. తాత్కాలిక నష్టాలను పౌర సంస్థతో భర్తీ చేసుకోవచ్చని సూచించింది. కాలుష్య నియంత్రణ కోసం తాత్కాలిక లేదా స్వల్ప కాలిక చర్యలు కాకుండా దీర్ఘకాలిక ప్రణాళిక అవసరం అని భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది. ఢిల్లీ ప్రభుత్వం పాఠశాలలను మూసివేయడం, ఆన్‌లైన్ తరగతులను అనుమతించడంపై సవాళ్లు సహా పిల్లలపై కాలుష్యం ప్రభావంపై దాఖలైన పిటిషన్లను విచారించిన కోర్టు.. జోక్యం చేసుకోవడానికి నిరాకరించింది. ఇటువంటి చర్యలు తాత్కాలిక ఉపశమనం కల్పించడానికి ఉద్దేశించిన మధ్యంతర విధాన నిర్ణయాలు అని పేర్కొంది. శీతాకాలంలో పాఠశాలలు 10 నుంచి 15 రోజులు మూసివేయబడ తాయని ధర్మాసనం తెలిపింది. ఏ కారణంతోనైనా ఎటువంటి బలవంతపు చర్యలు తీసుకోకూడదని ధర్మాసనం పేర్కొంది. ఢిల్లీ ప్రభుత్వం తరఫున హాజరైన అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటి మాట్లాడుతూ.. పాత వాహనాలు కాలుష్య స్థాయిలను మరింత దిగజారుస్తున్నాయని తెలిపారు.

## అమెరికా ఫోన్‌లో ఏముంది?..

(మొదటిపేజీ తరువాయి)

నంబర్లు మావోయిస్టుల ఖాతాలో పెట్టి రివ్యూ కమిటీ నుంచి ట్యాపింగ్‌కు అనుమతి పొందిన నేపథ్యంలో అలా ఎందుకు చేశారు? ప్రముఖుల ఫోన్ నంబర్లు పెట్టమని ఎవరైనా చెప్పారా? మీరే నిర్ణయం తీసుకున్నారా? మావోయిస్టుల పేరుతో రాజకీయ నాయకుల ఫోన్ నెంబర్లు పెట్టమని ఎవరు చెప్పారు? అని సిట్ ప్రశ్నిస్తోంది. అయితే డేటా డిలీట్ పై పొంతనలేని సమాధానాలు చెబుతున్నట్లు తెలుస్తోంది. అమెరికాలో ఉన్న ఐఫోన్ లో క్లౌడ్ డేటా ఓపెన్ చేసినట్లు,ఫోన్ అమెరికాలో ఎందుకు వదిలేసి వచ్చినట్లు? అంటూ రాజకీయ ప్రముఖుల సీడీఆర్ డేటాతో ప్రభాకర్‌ని సిట్ ప్రశ్నించింది. ఎందుకు ట్రేస్ చేయాల్సి వచ్చింది. గత ప్రభుత్వ అమాత్యుల పాత్ర ఉందా? అని ప్రశ్నించగా ఆ మాటలు దాటవేస్తూ.. విచారణకు ప్రభాకర్ రావు ఇబ్బందులు పెడుతున్నట్టు సమాచారం. ప్రభాకర్ రావు 5ఐ క్లౌడ్, 5జిమెయిల్ ఖాతాల్లో ఉన్న డేటాపై సిట్ దర్యాప్తు చేసింది. గతంలో నాలుగు జీమెయిల్ ఖాతాలు, ఐక్లౌడ్ 2 అకౌంటల పాస్‌వర్డ్ ఇవ్వడంతో డేటా కనిపించకుండా ఉండటంతో సిట్ వాటిని ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌కి పంపింది. దానితో సిట్ ఎఫ్ఎస్ఎల్ డేటా ఆధారంగా ప్రశ్నిస్తున్నట్టు. మరోవైపు సింక్ అయిన డేటా యాపిల్, జిమెయిల్ కంపెనీల నుండి సిట్ అధికారులు సమాచారం సేకరిస్తున్నారు. ఆ డేటాతో పాటు విచారణలో ప్రభాకర్ నోరు మెదిపితే కీలకమైన ఆధారాలు సిట్‌కు లభించనున్నాయి. అయితే తన వ్యక్తిగత సమాచారం మాత్రమే డివైస్ నుండి తొలిగించానని ప్రభాకర్ రావు సిట్‌కు తెలిపారు.ప్రభాకర్ రావు వాగ్మూలంపై వాస్తవం ఎంత అనేది జీమెయిల్,యాపిల్ కంపెనీల డేటాతో ముడిపడి ఉంది.

# మీ ప్రజాస్వామ్య ప్రయాణం అభినందనీయం

- సింహాల గడ్డపై అడుగిడడం.. సొంత గడ్డపై ఉన్నట్లుంది
- ఇథియోపియా పార్లమెంటులో ప్రధాని మోడీ ప్రసంగం



**న్యూఢిల్లీ, డిసెంబర్ 17 :** ఇథియోపియా ప్రజాస్వామ్య ప్రయాణాన్ని ప్రధాని మోడీ ప్రశంసించారు. 140 కోట్ల భారతీయ ప్రజల తరఫున స్నేహపూర్వక సోదరభావ శుభాకాంక్షలు తెలిపారు. ఇరుదేశాల జాతీయ గీతాలు.. ప్రజల్లో మాతృభూమి పట్ల గర్వాన్నీ, దేశభక్తినీ ప్రేరేపిస్తాయని కొనియాడారు. ఇథియోపియా పర్యటనలో ఉన్న భారత ప్రధాని నరేంద్ర మోడీ.. ఆ దేశ పార్లమెంట్ సంయుక్త సమావేశంలో ప్రసంగిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సింహాల దేశంలో అడుగు పెట్టడం పట్ల తన సొంత గడ్డపైనే ఉందన్న భావన కలుగుతోందన్నారు. తన స్వస్థలమైన గుజరాత్ కూడా సింహాలకు నిలయం కావడమే ఇందుకు కారణమని మోడీ పేర్కొన్నారు. ప్రధాని మోడీ ప్రసంగించిన పార్లమెంట్లలో ఇది 18వది కావడం విశేషం. ఈ సందర్భంగా.. భారత జాతీయ గేయమైన 'వందేమాతరం', ఇథియోపియా జాతీయ గేయం రెండూ మాతృభూమిని తల్లిగా సూచిస్తాయని మోడీ అభివర్ణించారు. మన వారసత్వం, సంస్కృతి, ప్రకృతి అందాల పట్ల గర్వపడటమే కాకుండా.. దేశాన్ని పరిరక్షించేందుకు అవి మనల్ని ప్రేరేపిస్తాయని మోడీ పేర్కొన్నారు. తనకు లభించిన ఇథియోపియా అత్యున్నత పౌర పురస్కారాన్ని వినయంతో స్వీకరిస్తున్నట్టు తెలిపారు. భారతీయుల తరఫున ఈ గౌరవాన్ని చేతులు జోడించి దేశ గౌరవాన్ని చాటుకున్నారాయన. ఇరు దేశాల మధ్య సాంస్కృతిక సారూప్యతలను ఈ సందర్భంగా ప్రత్యేకంగా కొనియాడారు. ఇథియోపియాలో అతిపెద్ద విదేశీ పెట్టుబడిదారులలో భారతీయ కంపెనీలూ ఉన్నాయని ప్రధాని మోడీ గుర్తు చేశారు. ఇరు దేశాలూ అభివృద్ధి చెందుతున్న దేశాలు కాబట్టి పరస్పర సహకారం అందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ ద్వైపాక్షిక సంబంధాన్ని వ్యూహాత్మక భాగస్వామ్యంగా వృద్ధి చేయాలని తాము నిర్ణయించుకున్నట్టు పేర్కొన్నారు. ఈ రెండు దేశాలు వాతావరణంతో పాటు స్ఫూర్తినీ పంచుకుంటాయని ఈ సందర్భంగా మోడీ తెలిపారు.



## రాజేంద్రనగర్‌లో హైకోర్టు భవన నిర్మాణం

### పనుల పురోగతిని పరిశీలించిన స్పెషల్ చీఫ్ సెక్రటరీ

**హైదరాబాద్, డిసెంబర్ 17 :** రాష్ట్ర ప్రభుత్వం రాజేంద్రనగర్‌లో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న నూతన హైకోర్టు భవన నిర్మాణ పనులను రోడ్లు మరియు భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ పర్యటనలో ఆయనతో పాటు ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్లు రాజేశ్వర్ రెడ్డి, లింగారెడ్డి క్షేత్రస్థాయి ఇంజనీర్లు, కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధులు మరియు కన్సల్టెంట్లు పాల్గొన్నారు. పనుల పురోగతిని సమీక్షించిన అనంతరం, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సంబంధిత అధికారులకు మరియు సంస్థలకు కీలక ఆదేశాలను జారీ చేశారు. సుమారు రూ. 2583.00 కోట్లు వ్యయంతో 36.52 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మిస్తున్న హైకోర్టు భవనం రాష్ట్ర ఐకానిక్ బిల్డింగ్‌లా ఉండాలని, అధికారులు అందుకు తగ్గట్టుగా మనసుపెట్టి పనిచేయాలని ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పనుల్లో జాప్యం కలగకుండా ఉండటానికి, కన్సల్టెంట్లు డ్రాయింగ్ షెడ్యూల్‌ను ముందుగానే అందించాలి. దీనివల్ల కాంట్రాక్ట్ సంస్థ అవసరమైన సిబ్బందిని, యంత్రాలను మరియు సామగ్రిని సిద్ధం చేసుకోవడానికి వీలవుతుంది. కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయాలని కాంట్రాక్ట్ సంస్థను ఆదేశించారు.'నుల పురోగతిపై శాఖా పరమైన అధికారులు కన్సల్టెంట్ మరియు కాంట్రాక్టర్‌తో తరచుగా సమీక్షా సమావేశాలు నిర్వహించాలని సూచించారు. జ్యుడీషియల్ అధికారుల సూచనల మేరకు సిద్ధం చేసి అనుమతులు తీసుకోవాలని కన్సల్టెంట్లను ఆదేశించారు. అలాగే, జోన్ 2కి సంబంధించిన అటవీ శాఖ అనుమతులను త్వరితగతిన పూర్తి చేయాలని స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్ చీఫ్ ఇంజనీర్‌కు సూచించారు.

## 20, 21 తేదీల్లో ఉపరాష్ట్రపతి పర్యటన

### ఏర్పాట్లపై ఆరా తీసిన సిఎస్ రామకృష్ణారావు



**హైదరాబాద్, డిసెంబర్ 17 :** భారత ఉప రాష్ట్రపతి సి.పీ. రాధాకృష్ణన్ హైదరాబాద్ లో ఈనెల 20 ,21 తేదీల్లో పర్యటించనున్నారు. డిసెంబర్ 20 వ తేదీన శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కు చేరుకొని అక్కడ నుండి నేరుగా రామోజీ ఫిలిం సిటీ కి వెళ్తారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ ల జాతీయ సదస్సు ముగింపు కార్యక్రమంలో పాల్గొని అక్కడ నుండి లోక్ భవన్ లో రాత్రి బస చేస్తారు. 21 వ తేదీ ఉదయం కన్హా శాంతి వనంలో ఏర్పాటు చేసిన ప్రపంచ ధ్యాన దినోత్సవం కార్యక్రమంలో పాల్గొని అక్కడి నుండి శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌కు చేరుకొని న్యూఢిల్లీ తిరిగి వెళ్తారు. ఉప రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు సంబంధిత ఉన్నతాధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. బందోబస్తు ఏర్పాట్లు, ఉప రాష్ట్రపతి ప్రయాణించే మార్గంలో రహదారుల నిర్వహణ, ప్రోటోకాల్ తదితర ఏర్పాట్లపై సమీక్షించారు. ఉప రాష్ట్ర పతి పర్యటనకు ఏ విధమైన లోటు జరగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## మెడికల్ కాలేజీలు ప్రైవేట్‌కు ధారాదత్తం

- జగన్ హయాంలో 17 మెడికల్ కాలేజీలు ప్రారంభం
- పేదలకు వైద్యం అందుబాటులోకి తేవాలన్న లక్ష్యం
- వైసీపీ స్టేట్ కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి

**అమరావతి, డిసెంబర్ 17 :** మాజీ సీఎం వైఎస్ జగన్ విజన్‌తో 17 మెడికల్ కాలేజీల నిర్మాణం చేపట్టారని, ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో ఒక సూపర్ స్పెషాల్టీ ఆస్పత్రి ఉండాలన్నది సంకల్పించారని వైసీపీ స్టేట్ కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. ప్రభుత్వ వైద్యశాలలు వస్తే ఆరోగ్యశ్రీ ఖర్చులు తగ్గుతాయని జగన్ భావించారన్నారు. సీఎం చంద్రబాబు ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేస్తున్నారని మండిపడ్డారు. విద్య, వైద్యం పూర్తిగా ప్రైవేట్ పరం అయితే ప్రభుత్వం ఉండి ఏం లాభం అని.. ఇది పీపీపీ కాదు, పెద్ద స్కామ్ అన్ని ÷ర్ అయ్యారు. ఏదైనా ప్రైవేటుకు వెళ్తే ప్రజలకి నష్టమే అని సజ్జల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు.'వైఎస్ జగన్ చాలా కృషి చేసి 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు తీసుకువచ్చారు. సీఎం చంద్రబాబు ప్రభుత్వం అన్యాయంగా ప్రైవేట్ పరం చేస్తానంటుంది. ప్రైవేటుపరం అయిపోతే పేదల పరిస్థితి ఏంటి?. విద్య, వైద్యం పూర్తిగా ప్రవేటు అయిపోతే ప్రభుత్వం ఉండి ఏం లాభం?. ప్రైవేట్ అత్యుత్తమం అని చంద్రబాబు చెప్పడం దారుణం. ప్రైవేట్ వాళ్ళు ఎందుకు సర్వీస్ చేస్తారు?. సొంతగా సర్వీస్ చేస్తే పర్లేదు ప్రభుత్వ ఆస్తులు కట్టబెట్టాక ఏంటి?. ఇది పీపీపీ కాదు పెద్ద స్కాం. ప్రజల నుంచి పెద్ద ఎత్తున స్పందన వచ్చింది. విభజన తర్వాత ఇంత స్పందన రావడం ఇదే మొదటిసారి. అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి సంతకాలు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగ 1.4 కోట్ల సంతకాలు వచ్చాయి. ప్రజల స్పందనకి చంద్రబాబు కొంచం తగ్గారు. ప్రభుత్వ అనే పేరు ఉంటుంది అంటున్నాడు. పేరు ఒక్కటే ఉంటే ఏమి ఉపయోగం.. అన్ని ఇచ్చి ప్రైవేటుకి ఇవ్వడం ఏంటి?. రాష్ట్రంలో చాలా మెడికల్ కాలేజీలు హాస్పిటల్స్ ప్రభుత్వం నడపడం లేదా?. రెండేళ్లు జీతాలు ఇస్తాం అంటున్నారు.. వాటికి అయ్యే ఖర్చుతో కాలేజీలు పూర్తి చెయ్యండి. ఏ విద్యార్థి అయినా ప్రభుత్వ మెడికల్ కాలేజీలో చదవాలని కోరుకుంటారు. అవసరం లేకపోయినా చంద్రబాబు ప్రైవేటీకరణను నెత్తిన పెట్టుకున్నాడు' అని సజ్జల మండిపడ్డారు. 'సీఎం చంద్రబాబు సిద్దాంతమే ప్రవేటీకరణ. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటమే. చంద్రబాబు ఇక్కడితో ఆగడు పీహెచ్సీలు కూడా ప్రయివేటుకు ఇస్తాను అంటాడు. చంద్రబాబు రాష్టానికి తీరని ద్రోహం చేస్తున్నాడు. కోటి నాలుగు లక్షల 11 వేల సంతకాలు వచ్చాయి. బ్యాలెట్ బాక్స్ లో ఓటు వేసినట్టే ప్రజలు తీర్పు ఇచ్చారు. ప్రజల నిర్ణయాన్ని చంద్రబాబు గౌరవించాలి.. కావాలి అంటే క్రెడిట్ నువ్వే తీసుకో. చంద్రబాబుకి క్రెడిట్ చోరీ చెయ్యడం అలవాటే కదా. చంద్రబాబు ఈ వయసులో ప్రజల ఉసురు పోసుకోవద్దు.. నిర్ణయం మార్చుకో. మిగిలిన రంగాల్లో ప్రైవేటీకరణ వేరు.. మెడికల్ కాలేజీలు వేరు. ఏదైనా ప్రైవేటుకు వెళ్తే ప్రజలకి నష్టమే. రోడ్లు పీపీపీలో జరుగుతున్నాయి, అందుకే టోల్ టాక్స్ భారీగా వసూల్ చేస్తున్నారు. ప్రజల్లోకి వెళ్లే ధైర్యం మంత్రులకి ఉందా?' అని సజ్జల రామకృష్ణారెడ్డి ప్రశ్నించారు.

## కాంగ్రెస్, బిఆర్ఎస్ వర్గాల ఘర్షణ

### ఇరువర్గాలను చెదరగొట్టిన పోలీసులు

**ఖమ్మం, డిసెంబర్ 17 :** ఖమ్మం జిల్లా టేకులపల్లి మండలం బద్దుతండాలో కాంగ్రెస్, బీఆర్ఎస్ వర్గీ యుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఓ వ్యక్తి తొలుత గుర్తింపు కార్డు లేకుండా పోలింగ్ కేంద్రానికి వెళ్లాడు. ఓటేసేందుకు అధికారులు నిరాకరించ డంతో వెనుదిరిగాడు. ఆ తర్వాత గుర్తింపు కార్డుతో మరోసారి అక్కడికి వచ్చాడు. ఈ క్రమంలో గమనిం చిన కాంగ్రెస్ అభ్యర్థి భూక్యా గంగారావు.. సదరు వ్యక్తి దొంగ ఓటు వేస్తున్నాడని ఆరోపిస్తూ ఆగ్రహానికి గురై అతడిపై చేయిచేసుకున్నాడు. దీంతో ఇరు పార్టీల కార్యకర్తల మధ్య జరిగిన వాగ్వాదం ఘర్షణకు దారి తీసింది. పోలీసులు అక్కడికి చేరుకుని ఇరు వర్గాలను చెదరగొట్టారు. టేకులపల్లి సీఐ బత్తుల సత్యనారాయణ, ఎస్సై రాజేందర్ ఆధ్వర్యంలో పోలీసులు పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. నల్గొండ జిల్లా డిండి మండలం శాంతిగూడెంలోనూ రెండు వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తలు పరస్పరం దాడి చేసుకున్నారు. ఈ ఘటనలో ఒకరికి గాయమైంది. అతడిని ఆస్పత్రికి తరలించారు. పోలీసులు అక్కడికి చేరుకుని ఇరువర్గాలను చెదరగొట్టారు. కరీంనగర్ జిల్లా జమ్మి కుంట మండలం విలాసాగర్‌లో సర్పంచ్ అభ్యర్థి వద్ద పోలీసులు నగదు స్వాధీనం చేసుకన్నారు. స్థానిక పోలింగ్ కేంద్రం సమీపంలో జనం గుమిగూడి ఉండటంతో పోలీసులు అక్కడికి వెళ్లారు. సర్పంచ్ అభ్యర్థి వద్ద రూ.28,500 నగదును స్వాధీనం చేసుకున్నారు.

## రెండేళ్లుగా గ్రామాల్లో అభివృద్ధి శూన్యం

### ఓటేసిన మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి

**మహబూబ్‌నగర్, డిసెంబర్ 17 :** అధికార పార్టీ ఎన్ని ఇబ్బందులు పెట్టిన బీఆర్ఎస్ అభ్యర్థులు తెగించి కోట్లాడుతున్నారని, మూడో విడతలలో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు గెలుపు ఖాయమని దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం భూత్పూర్ మండలం అన్నసాగర్ గ్రామంలో కుటుంబ సభ్యులతో కలిసి ఆయన ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండేళ్ల కాలంలో గ్రామాలు అభివృద్ధి చెందలేదని పేర్కొన్నారు. రెండేళ్లుగా ప్రజలు అవకాశం కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యేల సొంత గ్రామంలో కాంగ్రెస్ ఓటమి పాలవుతుండడంతో కాంగ్రెస్ సర్పంచును గెలిపిస్తేనే నిధులు మంజూరు చేస్తామని అనేక చోట్ల ఎమ్మెల్యేలు ఓటమితో ఫ్రస్టేషన్‌తో మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. ఎమ్మెల్యే నియోజకవర్గంలో అందరికీ ప్రజా ప్రతినిధిగా ఉంటారని, అభివృద్ధి, సంక్షేమంలో ప్రజలను సమానంగా చూడాలన్నారు. సీఎం జిల్లా నుంచి ఉన్నప్పటికీ ఆశించినంత అభివృద్ధి జరగడం లేదని ఆరోపించారు. రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం సాధిస్తుందని వెల్లడించారు.

## మైలార్‌దేవ్‌పల్లిలో ఇన్నోవా కారు బీభత్సం

### ఒకరు మృతి.. తండ్రీ కొడుకులకు తీవ్ర గాయాలు

**హైదరాబాద్, డిసెంబర్ 17 :** నగరంలోని మైలార్‌దేవ్‌పల్లిలో ఇన్నోవా కారు బీభత్సం సృష్టించింది. ఫుట్‌పాత్‌పై నిద్రిస్తున్న వారిపైకి కారు దూసుకెళ్లడంతో ఒకరు మరణించగా, తండ్రీ కొడుకులు తీవ్రంగా గాయపడ్డారు. బుధవారం తెల్లవారుజామున 5 గంటల సమయంలో వేగంగా దూసుకొచ్చిన ఇన్నోవా కారు అదుపుతప్పి దుర్గానగర్ వద్ద ఓ షెడ్డులోకి దూసుకెళ్లిది. దీంతో అందులో నిద్రిస్తున్న వారిపైనుంచి వెళ్లింది. ఈ ప్రమాదంలో దీపక్ (25) అనే యువకుడు అక్కడికక్కడే మృతిచెందాడు. అతని తండ్రి ప్రభుమహరాజ్ (60), సత్తునాథ్ (27) తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను ఉస్మానియా దవాఖానకు తరలించారు. బాధితులు మధ్యప్రదేశ్‌కు చెందిన వారిగా గుర్తించారు. శంషాబాద్ నుంచి సంతోశ్‌నగర్ వైపు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. కాగా, ప్రమాదానికి కారణమైన కారులో ముగ్గురిని అదుపులోకి తీసుకున్నామని, మరో ముగ్గురు పరారీలో ఉన్నారని వెల్లడించారు.

## సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గట్టిగా బుద్ధి

- గ్రామపాలన పడకేయడంతో ఓటుతో సమాధానం
- తూప్రాన్ మండల సర్పంచ్‌లతో హరీష్ రావు



**సిద్దిపేట, డిసెంబర్ 17 :** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు దిమ్మతిరిగే ఫలితాలు వచ్చాయని.. రేవంత్ రెడ్డికి మైండ్ బ్లాక్ అయిందని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. పల్లె ప్రకృతి వనాలు, డంపు యార్డులు అన్నీ మూలకు పడ్డాయని తెలిపారు. అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని.. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పారని అన్నారు. బుధవారం నాడు గజ్వేల్ నియోజకవర్గం తూప్రాన్ మండలనికి చెందిన పలువురు సర్పంచ్‌లను హరీష్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి దిమ్మతిరిగే ఫలితాలు వచ్చాయని... ప్రజల తీర్పు చూసి కాంగ్రెస్ నాయకులకు షాక్ తగిలిందన్నారు. మొదటి దఫా ఫలితాలు చూసి షాక్ అయ్యారని.. రెండో దఫా ఫలితాలు చూసి మైండ్ బ్లాక్ అయ్యిందంటూ కామెంట్స్ చేశారు. ఇక ఈ రాత్రి వచ్చే మూడో దశ ఫలితాలు కూడా కాంగ్రెస్ పార్టీనీ నిరాశపరచక తప్పదని అన్నారు. ఈ ఓటమి భయంతోనే ఇప్పుడు డబ్బు సంచులు పట్టుకొని హైదరాబాద్ నుంచి బయలుదేరారని తెలిపారు. పోలీసులను అడ్డుపెట్టుకొని అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. నాడు ఢిల్లీలో అవార్డులు ఇస్తే తెలంగాణ పల్లెల పేర్లు లేకుండా జాబితా ఉండేది కాదని.. కానీ రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లలో తెలంగాణకు ఒక్క అవార్డు కూడా రాలేదని అన్నారు. పల్లెలు అపరిశుభ్రంగా మారాయని... కనీసం కేసీఆర్ కొనిచ్చిన ట్రాక్టర్లలో డీజిల్ పోసే పరిస్థితి కూడా ఈ ప్రభుత్వానికి లేదని దుయ్యబట్టారు. నాడు కేసీఆర్ ప్రతి నెలా పల్లెలకు నిధులు విడుదల చేసేవారని.. కానీ రేవంత్ రెడ్డి వచ్చాక రాష్ట్ర ప్రభుత్వ నిధులు, కేంద్ర ప్రభుత్వ నిధులు బంద్ అయ్యాయన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదని కాంగ్రెస్ నాయకులను మాజీ మంత్రి హెచ్చరించారు. దాడులు మానుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయన్నారు. బిఆర్ఎస్‌లో గెలిచిన వారిని బలవంతంగా పార్టీలో చేర్చుకోవాలని చూసినా కుదరదన్నారు. ఎందుకంటే బీఆర్ఎస్ కార్యకర్తలు ఉద్యమకారులని గుర్తుంచుకోవాలని..వారు బెదిరింపులకు లొంగరని స్పష్టం చేశారు. దేశం వన్ నేషన్ వన్ ఎలక్షన్ దిశగా వెళ్తోందని.. బహుశా మరో ఆరు నెలల్లోనో ఏడాదిలోనో ఎన్నికలు రావచ్చని చెప్పుకొచ్చారు. రెండేళ్లలో కచ్చితంగా మళ్ళీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని... మళ్ళీ కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. గెలిచిన సర్పంచులంతా ధైర్యంగా ఉండాలని.. మళ్ళీ గ్రామాలకు మంచి రోజులు వస్తాయని... అభివృద్ధి పథంలో గ్రామాలన్నీ ప్రయాణిస్తాయని మాజీ మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు.

## పాఠశాలలకు బాంబు బెదిరింపులు

### అప్రమత్తం అయిన పోలీసులు

**గాంధీనగర్, డిసెంబర్ 17 :** గుజరాత్‌లో బాంబు బెదిరింపులు కలకలం రేపాయి. అహ్మదాబాద్ లోని పలు పాఠశాలలకు బుధవారం ఉదయం బెదిరింపు మెయిల్స్ వచ్చాయి. అప్రమత్తమైన పోలీసులు ఆయా పాఠశాలల్లో తనిఖీలు చేపట్టారు. నగరంలోని మహారాజా అగ్రసేన్ స్కూల్, వేజల్పూర్ జైడస్ స్కూల్, నిర్మాణ్ స్కూల్, డివైన్ స్కూల్, ఆవిష్కర్ స్కూల్, కలోల్ దేవ్ ఇంటర్నేషనల్ సహా ప్రముఖ పాఠశాలలకు ఈ బెదిరింపులు వచ్చాయి. పాఠశాలల ఆవరణలో పేలుడు పదార్థాలు ఉంచినట్లు బెదిరింపు మెయిల్‌లో పేర్కొన్నారు. అప్రమత్తమైన ఆయా పాఠశాలల యాజమాన్యాలు పోలీసులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన పోలీసులు బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో పాఠశాలల వద్దకు చేరుకొని తనిఖీలు చేపట్టారు. విద్యార్థులు, సిబ్బందిని బయటకు పంపి క్షుణ్ణంగా సోదాలు చేపట్టారు. అయితే, ఈ తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలూ, అనుమానాస్పద వస్తువులూ లభించలేదు. ఈ మేరకు బెదిరింపు మెయిల్స్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పాత సామాన్ల డంపింగ్ అగ్నికి ఆహుతి

**సిద్దిపేట, డిసెంబర్ 17 :** సిద్దిపేట జిల్లా అక్బర్‌పేట-భూంపల్లి మండల కేంద్రంలోని ఓ పాత ఇనుప సామాన్ల డంపింగ్ యార్డులో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. డంపింగ్ యార్డులో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో.. రూ.లక్షల విలువైన వస్తువులు అగ్నికి ఆహుతయ్యాయి. నిల్వ ఉంచిన ప్లాస్టిక్ వస్తువులకు మంటలు అంటుకొని క్షణాల్లో ఉవ్వెత్తున ఎగసిపడ్డాయి. దీంతో పరిసర ప్రాంతాల ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ప్రమాదంపై సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంద్గి ÷ర్ఇరజిన్లతో హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## పల్లె ప్రజల్లో కేసీఆర్ సిఎం కావాలన్న ఆకాంక్ష : హరీష్ రావు

**సిద్దిపేట, డిసెంబర్ 17 :** కేసీఆర్ సీఎం కావాలని.. బీఆర్ఎస్ మళ్లీ రావాలని పల్లె ప్రజలు తీర్పునిచ్చారని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ప్రజల్లో విశ్వసనీయత కోల్పోయాని తెలిపారు. సిద్దిపేట జిల్లా నాంచారుపల్లి బీజేపీ సర్పంచ్ నరసింహారెడ్డి ఇవాళ బీఆర్ఎస్‌లో చేరారు. ఆయనకు హరీశ్‌రావు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పెద్దకోడూరుకు చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు కూడా బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. నమ్మకానికి, విశ్వాసానికి ప్రతీక కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ అని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ కపట నాటకాలకు సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలు కర్రుకాల్చి వాతపెట్టారని అన్నారు. బీజేపీది సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్ కాదు.. అది సబ్‌కా బక్వాస్ అని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి చీఫ్ మినిస్టర్ కాదు.. పేదల పథకాలకు ఎసరుపెట్టే కటింగ్ మాస్టర్ అని విమర్శించారు.

## భూపాలపల్లిలో కూలిన చెక్ డ్యామ్

**జయశంకర్ భూపాలపల్లి, డిసెంబర్ 17 :** మల్హర్ రావు మండలం వల్లెకుంట గ్రామ పరిసరాల్లో మానేరుపై నిర్మించిన చెక్ డ్యాం కొద్దిమేర కూలిపోయింది. 10 మీటర్ల మేర చెక్ డ్యాం గోడ కూలింది. ఫలితంగా నీరంతా దిగువకు వృథాగా పోతోంది. ఘటన జరిగిన సమయంలో చేపలు పడుతున్న ఇద్దరు మత్స్యకారులు ప్రవాహ ఉధృతికి కొద్దిదూరం కొట్టుకుపోయారు. తర్వాత ఈదుకుంటూ ఒడ్డుకు చేరడంతో వారికి ప్రాణాపాయం తప్పింది.

## కొత్త డిస్కమ్ ఏర్పాటుకు ఆమోదం

### ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

**హైదరాబాద్, డిసెంబర్ 17 :** విద్యుత్‌శాఖలో మరో విద్యుత్ పంపిణీ సంస్థ డిస్కంను ఏర్పాటుకు తెలంగాణ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. మూడో డిస్కమ్‌కు సంబంధించిన మార్గదర్శకాలను బుధవారం విడుదల చేసింది. వ్యవసాయానికి, పేదల గృహాలకు 200 యూనిట్లు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలకు ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ పథకాల నిర్వహణ, అలాగే ప్రభుత్వ విద్యుత్ రంగాన్ని సంస్కరించడం ఈ డిస్కం ముఖ్య ఉద్దేశం. ఇప్పటికే ఉన్న తెలంగాణ సదరన్, నార్తర్న్ డిస్కమ్‌లతో పాటు ఈ కొత్త డిస్కం పనిచేయనుంది. దీనివల్ల విద్యుత్ పంపిణీ వ్యవస్థలో ఆర్థిక స్థిరత్వం, సంక్షేమ పథకాల అమలును మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకున్నారు. కొత్త డిస్కమ్ ఏర్పాటుపై గతంలోనే కేబినేట్‌లో నిర్ణయించారు. దీనిద్వారా విద్యుత్ వినియోగాన్ని లెక్క కట్టాలని చూస్తున్నట్లు తెలుస్తోంది.

## హిడ్మా ఎన్‌కౌంటర్‌పై హైకోర్టులో పిల్

### పిల్ దాఖలు చేసిన జయ వింధ్యాల

**అమరావతి, డిసెంబర్ 17 :** మావోయిస్టు అగ్ర నేత హిడ్మా ఎన్‌కౌంటర్ సంచలనంగా మారింది. హిడ్మాతోపాటు ఇతరుల ఎన్‌కౌంటర్ పై పీపుల్స్ యూనిటి ఫర్ సివిల్ లిబర్టీస్ హ్యూమన్ రైట్స్ ఫోరం అధ్యక్షురాలు జయ వింధ్యాల హై కోర్టులో పిల్ దాఖలు చేశారు. ఈ ఘటనపై సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం సిట్టింగ్ జడ్జీతో లేదా ఒక ప్రత్యేక దర్యాప్తు బృందం ద్వారా నిష్పక్షపాత విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. జయ వింధ్యాల దాఖలు చేసిన పిటీషన్ విచారణ సందర్భంగా ఏపీ అడ్వకేట్ జనరల్ దమ్మాళపాటి శ్రీనివాస్ వాదనలు వినిపించారు. సుప్రీంకోర్టు తీర్పును ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం ముందు ఉంచారు. మెజిస్టీరియల్ విచారణపై పిటిషనర్ల కు అభ్యంతరం ఉంటే సెషన్స్ జడ్జ్ లేదా మెజిస్ట్రేట్‌ని ఆశ్రయించాలని పేర్కొన్నారు. నేరుగా హై కోర్టులో ప్రజాప్రయోజన వాజ్యం దాఖలు చేయడం కంటే, కింది కోర్టులో ఫిర్యాదు చేసి విచారణ కోరడం సరైన పక్రియ అని ఆయన అభిప్రాయపడ్డారు. ఎన్‌కౌంటర్ జరిగిన తర్వాత చట్టబద్దంగా జరగాల్సిన మెజిస్టీరియల్ విచారణ ఇప్పటికే మొదలైందని, దర్యాప్తు సంస్థలు నిబంధనల ప్రకారమే వ్యవహరిస్తున్నాయని ఏజీ కోర్టుకు తెలిపారు. ఇదిలా ఉంటే.. అడ్వకేట్ జనరల్ దమ్మాళపాటి శ్రీనివాస్ వాదనలను పరిగణలోకి తీసుకున్న హై కోర్టు ధర్మాసనం, ఈ విషయంలో మరింత లోతుగా అధ్యాయనం చేయాలని పిటీషనర్ తరుపు న్యాయవాదిని ఆదేశించడం గమనార్హం.



## ఆత్మకూరు అభివృద్దే లక్ష్యంగా పని చేస్తా

### సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్

**ఆత్మకూర్ (ఎం).రాజముద్ర న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్( ఎం) మండల కేంద్రంలో గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా ఆత్మకూరు ఎం గ్రామ బీజేపీ పార్టీ బలపరిచిన బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ 148 ఓట్ల మెజార్టీతో గెలుపొందరు. ఈ సందర్భంగా బీసు ధనలక్ష్మి మాట్లాడుతూ నన్ను ఓట్లు వేసి సర్పంచ్ గా గెలిపించిన ఆత్మకూరు మండల ప్రజలకు బిఆర్ఎస్ బీజేపీ పార్టీ కార్యకర్తలకు ధన్యవాదములు తెలిపారు.గ్రామాన్ని అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతిఒక్కరికి అందజేస్తా అన్నారు.



## నర్సాపురం గ్రామ ప్రజలకు రుణపడి ఉంటా

### సర్పంచ్ కావటి మంజుల ఉప్పలయ్య

**వలిగొండ.రాజముద్ర న్యూస్ :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం నర్సాపురం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేసిన కావటి మంజుల ఉప్పలయ్య సర్పంచ్ గా భారీ మెజార్టీతో గెలుపొందరు. వారు మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి చేసే అవకాశం కలిపించారు. ప్రజాసేవ నా లక్ష్యం గ్రామాన్ని అన్నిరంగాలలో ముందుకు తీసుకెళ్తా నా గెలుపు కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసిన కార్యకర్తలు ఓట్లు వేసిన గ్రామ ప్రజలకు ధన్యవాదములు తెలిపారు.



## గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో సన్మానం

**రామారెడ్డి డిసెంబర్ 17 (రాజ ముద్ర) :** కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలంలో బుధవారం రోజున గంగపుత్ర సంగం ఆధ్వర్యంలో నూతనంగా గెలిచిన గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్, ఉప సర్పంచ్ హనుమయుల నవీన్, 3వ వార్డ్ మెంబర్ పిప్పిరి లింబాద్రి లను శాలువాతో సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు , వారు మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ వారి సమస్యలను ఎప్పటికప్పుడు తీర్చాలని కోరారు, 3వ వార్డ్ తమ సంఘ సభ్యుడు పిప్పిరి లింబాద్రి ఓర ఓరి పోరులో గెలుపొందడం చాలా సంతోష దాయకం అన్నారు. తాను కూడా మంచి సేవలు ప్రజలకు చేయాలని కోరుకుంటున్నామని తెలిపారు.



## పెద్ద పులి సంచరిస్తుంది జాగ్రత్త : అటవీశాఖ అధికారి

**రామారెడ్డి డిసెంబర్ 17 ( రాజ ముద్ర) :** కామారెడ్డి జిల్లా మాచారెడ్డి అటవీశాఖ రేంజ్ పరిధిలో, రామారెడ్డి మండలంలో పెద్దపులి సంచరిస్తున్నట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు, అటవీశాఖ అధికారులు జారీచేసిన హెచ్చరిక ప్రకారం గ్రామ ప్రజలు తప్పకుండా ఈ విషయాలు పాటించాలని అడవి ప్రాంతాలకు ఎవరు వెళ్లొద్దని పంట చేలలో సాయంత్రం ఐదు గంటల వరకు నుండి ఉదయం 7 గంటల వరకు వెళ్లకూడదని తెలిపారు. పులి ఆనవాలు ఎవరికి కనిపించినా అధికారులకు తెలపాలని చెప్పారు.



## ఘనంగా శ్రీ వెంకటాద్రి జ్యుయలర్స్ ప్రారంభం

**సూర్యాపేట,రాజముద్ర న్యూస్ :** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని స్థానిక బొడ్రాయి బజార్లో శ్రీ వెంకటాద్రి జ్యుయలర్స్ గోల్డ్ సిల్వర్ షోరూమ్ ను జ్యువెలరీ అసోసియేషన్ అధ్యక్షులు అంతటి విజయ్ కుమార్ చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినియోగదారుల అభిరుచులకు తగ్గిన డిజైన్లు తగిన బడ్జెట్లో అందించే దిశగా పనిచేయాలని అన్నారు జ్యువెలరీ నిర్వాహకుడు మామిడి నాగ వెంకట హరీష్ మాట్లాడుతూ ఆకర్షణీయమైన ఆభరణాలు ఎంపిక తో పాటు వినియోగదారుడు తమ కుటుంబ సభ్యులుగా భావించబడతామని వారికి అధిక నాణ్యత గల ఆభరణాలు అందించడంలో ముందుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జ్యువలరీ అసోసియేషన్ కోశాధికారి బుర్లె మధు, తదితరులు పాల్గొన్నారు నిర్వాహకులకు బంధు మిత్రులు పట్టణ ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేశారు.


# యువ సర్పంచ్ అభివృద్ధిలో ముందుండాలి

## ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

- ఆమనగల్లు సర్పంచ్ పిల్లల సందీప్‌కు ఘన సన్మానం
- గెలిచిన పాలకవర్గానికి ఎమ్మెల్యే అభినందనలు



**వేములపల్లి, రాజముద్ర న్యూస్:** గ్రామాల అభివృద్ధిలో యువ నాయకత్వం క్రియాశీలక పాత్ర పోషించాలని, ప్రజలకు సేవలందించడంలో ముందుండాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసి ఆమనగల్లు గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేశారు. గ్రామపంచా యతీ సర్పంచ్‌గా ఎన్నికైన పిల్లల సందీప్‌ను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సర్పంచ్ సందీప్‌కు పుష్పగుచ్ఛం అందించి, శాలువా తో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లా డుతూ.. ప్రజలు యువతపై ఎంతో నమ్మకంతో గెలిపించా రని, ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామాభివృద్ధికి పాటుపడాలని సూచించారు. గ్రామస్తులకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని దిశా నిర్దేశం చేశారు. నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు, సర్పంచ్‌కు, ఇతర ప్రజాప్రతినిధులకు ఎమ్మెల్యే ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. అందరూ కలిసికట్టుగా గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. ఈ సన్మాన కార్యక్రమంలో సర్పంచ్‌తో పాటు పలువురు వార్డు మెంబర్లు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## జిల్లాలో గ్రామపంచాయితీ ఎన్నికలు ప్రశాంతం

- పోలీస్ సిబ్బంది కర్తవ్య దీక్ష, బాధ్యతతో పని చేశారు
- సమన్వయంతో పని చేసిన అధికారులకు, సహకరించిన ప్రజలకు ధన్యవాదాలు.
- పోలీసు సిబ్బంది ప్రతిఒక్కరికీ అభినందనలు.
- నరసింహ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా.



**సూర్యాపేట, రాజముద్ర న్యూస్ :** సూర్యాపేట జిల్లా పరిధిలో గ్రామపంచాయితీ ఎన్నికలు మూడు విడతలు అత్యంత ప్రశాంతం వాతావరణంలో జరిగాయని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ వెల్లడించారు. ఈనెల 11వ తేదీ నుండి మూడు విడతల్లో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన ప్రజలు,పోలీస్ అధికారులు,ఇతర శాఖ సిబ్బంది,ప్రభుత్వ అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ఎస్పీ,అదనపు ఎస్పీలు,డిఎస్పీ లు పై స్థాయి పోలీసు అధికారుల నుండి హోంగార్డ్ స్థాయికి అధికారి వరకు మొత్తం 1500 పైగా పోలీసులు విధులు నిర్వహించారని,ఎన్నికల తేదీలు ఖరారైన నాటి నుండి జిల్లా పరిధిలో పటిష్టంగా ఎన్నికల నిబంధనలను అమలు చేయడం జరిగిందన్నారు.ఇందులో భాగంగా జిల్లా సరిహద్దుల వెంట ఏడు చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహించడం జరిగింది అని, ప్రజలు ప్రలోభాలకు, భయభ్రాంతులకు గురి కాకుండా అత్యంత నిఘా ఉంచాం అన్నారు. గ్రామాల్లోను ముమ్మరంగా తనిఖీ నిర్వహించడం ద్వారా నేటి వరకు 1.20 లక్షల రూపాయలతో పాటు, 144 కేసుల్లో సుమారు 10 లక్షల 53 వేల రూపాయల విలువ గల 1740 లీటర్ల మద్యం పోలీసులు వివిధ ప్రాంతాల్లో స్వాధీనం చేసుకోవడం జరిగిందని.ఎన్నిక సందర్భంగా లైసెన్స్ కలిగి వున్న 79 తుపాకులను తాత్కాలిక స్వాధీనం చేసుకోవడంతో పాటు,గతంలో ఎన్నికల్లో గొడవలకు పాల్పడిన వ్యక్తులు రౌడీ షీటర్లు, అనుమానస్పద వ్యక్తులకు సంబంధించి ముందస్తుగా 429 కేసుల్లో 1488 మందిని బైండోవర్ చేయడం జరిగిందని తెలిపారు ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడం కోసం పోలీసు సిబ్బంది చలి, పగలు,రాత్రి లెక్క చేయక కర్తవ్యదీక్షతో బాధ్యత పని చేశారు అన్నారు, సిబ్బంది ప్రతిఒక్కరూ కష్టపడి పని చేశారు అని అన్నారు. ఎన్నికలు ఇంత ప్రశాంతంగా జరగడంలో ఎంతో కృషి చేశారు, ప్రతిఒక్కరిని అభినందిస్తున్నట్లు తెలియజేశారు



## గ్రామ అభివృద్ధిలో ముందుంటాం

### గోదా రమాదేవి శ్రీనివాస్ గౌడ్

**ఉప్పల్, రాజముద్ర న్యూస్:** రెండో విడత సర్పంచ్ ఎన్నికల్లో భువనగిరి నియోజకవర్గం బొల్లేపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన స్వతంత్ర అభ్యర్థి గోధా రమాదేవి శ్రీనివాస్ గౌడ్ గెలుపొందిన సందర్భంగా వారికి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గోదా రమాదేవి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... గ్రామ ప్రజలు ఆదరించి మా విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నామని గ్రామ అభివృద్ధికి తోడ్పడుతామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చెట్టుకూరి దినేష్ కుమార్ , గుడుగుంట్ల వెంకటేష్ , మద రవి ,గణేష్ నేత ,చెరుకు సాయి రామ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## రామారెడ్డి వైన్ షాప్ పర్మిట్ రూమ్‌లో పాము పట్టించుకోని నిర్వాహకులు

**కామారెడ్డి, రాజమద్ర న్యూస్:** జిల్లాలోని రామారెడ్డి మండల కేంద్రంలో గల వైన్ షాప్ ఆనుకొని గల పర్మిట్ రూమ్ లో పాము కలకలం రేపిన ఉదంతం బుధవారం చోటు చేసుకుంది. వైన్ షాప్ నిర్వాహకులు ఎప్పటికప్పుడు ఫర్మేట్ రూమ్ ను , సరిగా పరిశుభ్రంగా ఉంచకపోవడం మూలంగా ఈ సంఘటన చోటు చేసుకున్నదని ప్రత్యక్ష సాక్షులు చెప్పారు. పర్మిట్ రూమ్ చుట్టుపక్కల ప్రాంతాలు చెత్తాచెదారం లేకుండా ఉంచకపోవడం మూలంగా ఈ ఘటనకు కారణమని బాధితులు తెలిపారు. మందు ప్రియులు పర్మిట్ రూంలో కూర్చొని ఉండగా ఈ సంఘటన చూసి భయభ్రాంతులకు గురై విషయం వైన్స్ నిర్వాహకులకు తెలుపగా నిర్వాహకులు పర్మిట్ రూముతో మాకు ఎలాంటి సంబంధం లేదు. పర్మిట్ రూమ్ నిర్వహణ పూర్తిగా పక్కన ఉన్న ఇతరులది అనగా తినుబండారాలు అమ్ముతున్నటు వంటి దుకాణం వారిది వారికి వెళ్లి చెప్పుకోండి ఏమైనా చేసుకోండి అని నిర్లక్ష్యపు ధోరణితో సమాధానం చెప్పినట్లు ప్రత్యక్ష సాక్షులు చెప్పారు. ప్రజల ఆరోగ్యమే కాకుండా ప్రాణాలు సైతం వైన్స్ నిర్వాహకులకు పట్టనట్టు వ్యవహరించడం వారి నిర్వహణ చూస్తుంటే అర్థమవుతుంది అని ప్రజలు అనుకుంటున్నారు. సంబంధిత డిపార్ట్మెంట్ వారు తక్షణం చర్యలు తీసుకోవాలని అక్కడ ఉన్న బాధితులు తెలిపారు.

## సీనియర్ సిటిజన్స్‌ని సమాజం గౌరవించాలి

### బీజేపీ ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ అధ్యక్షులు వెంకటేశ్వరరావు



**రంగారెడ్డి ప్రతినిధి, డిసెంబర్ 17 :** సీనియర్ సిటిజన్స్ ను సమాజం గౌరవించాలని, భారతీయ జనతా పార్టీ, ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ అధ్యక్షులు చందుపట్ల వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం నాడు జాతీయ పెన్షన్ దారుల దినోత్సవం పురస్కరించుకొని రిటైర్డ్ అసోసియేట్స్ ప్రొఫెసర్ అక్కినేపల్లి లక్ష్మీనరసింహారావు, అదేవిధంగా కలెక్టర్ కార్యాలయంలో రికార్డు అసిస్టెంట్ గా రిటైర్డ్ అయిన పాలెం రామకృష్ణారావు లను సన్మానించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సన్మాన గ్రహీతలకు శుభాకాంక్షలు తెలుపుతూ వారు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ల జీవించాలని సమాజంలోని ప్రతి ఒక్కరు సీనియర్ సిటిజన్ను గౌరవించాలని ప్రభుత్వం తరఫున వారికి అందవలసిన పెన్షన్ మరియు ఇతర బెన్ఫిట్స్ సకాలంలో అందించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా బ్రాహ్మణ సేవా సమైక్య అధ్యక్షులు ఆకవరం రమేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి దానం రామేశ్వరరావు కుంటముక్కల భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.



# ప్రధాని నరేంద్ర మోదీకి అరుదైన గౌరవం

(మొదటిపేజీ తరువాయి)

తొలి ద్వైపాక్షిక పర్యటనలో భాగంగా ఇథియోపియా రాజధాని అదిస్ అబాబా చేరుకున్నారు. అంతకముందు.. విమానాశ్రయంలో ఆయనకు అబీ అహ్మద్ అలీ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇరు దేశాల ప్రధానుల మధ్య పరస్పర ప్రయోజనకర విస్తృత స్థాయి ద్వైపాక్షిక చర్చలు జరిగాయి. థియోపియాకు వెళ్లడానికి ముందు జోర్డాన్ దేశంలో పర్యటించారు మోదీ. ఆ దేశ రాజధాని అమ్మాన్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్నారు. రానున్న ఐదేళ్లలో భారత్–జోర్డాన్ ద్వైపాక్షిక వాణిజ్య బంధాన్ని రెట్టింపు చేసి 500 కోట్ల డాలర్ల స్థాయికి చేరుకునేలా ప్రయత్నం చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. భారతదేశ ఆర్థికాభివృద్ధిలో భాగస్వామ్యం వహించి లబ్ది పొందాలని ఆ దేశ వాణిజ్య సంస్థలను కోరారు మోదీ. ఈ కార్యక్రమంలో ఆ దేశ యువరాజు హుసేన్ సహా వాణిజ్య, పరిశ్రమల శాఖల విభాగాధిపతులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లను తోసిపుచ్చిన స్పీకర్

(మొదటిపేజీ తరువాయి)



చేశారు. బీఆర్ ఎస్ నుంచి అసెంబ్లీకి ఎన్నికై పార్టీ ఫిరాయింపులకు పాల్పడ్డారంటూ మొత్తం పదిమంది ఎమ్మెల్యేలపై బీఆర్‌ఎస్ అనర్హత పిటిషన్లు దాఖలు చేయగా.. స్పీకర్ బుధవారం ఐదుగురి పిటిషన్లపై తీర్పు వెలువరించారు. బీఆర్‌ఎస్ నుంచి స్వచ్ఛందంగా వైదొలిగినట్లు ఆ పార్టీ దాఖలు చేసిన అనర్హత పిటిషన్లను కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీచేశారు. స్పీకర్ ఉత్తర్వులను శాసనసభ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తున్నట్లు అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వి.నర్సింహాచార్యులు ఒక ప్రకటన విడుదల చేశారు. దీంతో పార్టీ మారినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలు డాక్టర్ తెల్లం వెంకట్‌రావు, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, ప్రకాశ్‌గౌడ్, గూడెం మహిపాల్‌రెడ్డి, అరికెపూడి గాంధీకి ఊరట లభించినట్లయింది. మరో ఐదుగురు ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, సంజయ్ కుమార్, కాలె యాదయ్యపై బీఆర్‌ఎస్ దాఖలు చేసిన పిటిషన్లపై స్పీకర్ ఎప్పటిలోగా నిర్ణయం తీసుకుంటారనే అంశంపై సస్పెన్స్ నెలకొంది. రాజ్యాంగంలోని పదో షెడ్యూల్ నియమావళిని అనుసరించి డాక్టర్ తెల్లం వెంకట్‌రావు (భద్రాచలం)పై బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ స్పీకర్ ఎదుట అనర్హత పిటిషన్ దాఖలు చేశారు. అదే తరహాలో బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి (గద్వాల)పై పల్లా రాజేశ్వర్‌రెడ్డిబీ ప్రకాశ్‌గౌడ్ (రాజేంద్రనగర్), అరికెపూడి గాంధీ (శేరిలింగంపల్లి)పై కల్వకుంట్ల సంజయ్‌బీ గూడెం మహిపాల్‌రెడ్డి (పటాన్‌చెరు)పై చింత ప్రభాకర్ పిటిషన్లు దాఖలు చేశారు. స్పీకర్ చైర్మన్‌గా ఏర్పడిన ట్రిబ్యునల్ ఈ పిటిషన్లపై విచారణ జరిపింది. ఇరు పక్షాలకు వాదన వినిపించేందుకు తగిన సమయం, అవకాశాలు ఇచ్చినట్లు స్పీకర్ ప్రకటించారు. రాజ్యాంగంలోని పదో షెడ్యూలు, శాసనసభ (ఫిరాయింపుల ఆధారంగా అనర్హత)–1986 నిబంధనల మేరకు విచారణ జరిపినట్లు తెలిపారు.

## ట్రిబ్యునల్ చైర్మన్‌గా స్పీకర్ విఫలం

తాము దాఖలు చేసిన అనర్హత పిటిషన్లను స్పీకర్ డిస్మిస్ చేయడాన్ని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద, డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తప్పుబట్టారు. ట్రిబ్యునల్ చైర్మన్‌గా స్పీకర్ నిర్ణయాన్ని తమ పార్టీ వ్యతిరేకిస్తోందని కేపీ వివేకానంద అన్నారు. ఎమ్మెల్యేలు పార్టీ మారినా ఏమీ కాదని గతంలో సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలను స్పీకర్ నిర్ణయం బలపరిచేదిగా ఉందని చెప్పారు. కాంగ్రెస్ కార్యకలాపాల్లో బహిరంగంగా పాల్గొంటున్న ఫిరాయింపు ఎమ్మెల్యేల పట్ల స్పీకర్ నిర్ణయంపై బీఆర్‌ఎస్ న్యాయపోరాటం చేస్తుందన్నారు. తాము మరో ఐదుగురు ఎమ్మెల్యేలపై దాఖలు చేసిన పిటిషన్లపై స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చెప్పడం లేదన్నారు. స్పీకర్ నోటీసులకు ఇప్పటివరకు స్పందించని దానం నాగేందర్, కడియం శ్రీహరిని వెంటనే అనర్హులుగా ప్రకటించాలని పేర్కొన్నారు. తాము దాఖలు చేసిన పిటిషన్లను ఏ ప్రాతిపదికన డిస్మిస్ చేశారో వెల్లడించాలని కోరినా స్పీకర్ స్పందించడం లేదన్నారు. సుప్రీంకోర్టు విధించిన గడువును దృష్టిలో పెట్టుకుని అనర్హత పిటిషన్లపై స్పీకర్ వెలువరించిన నిర్ణయం తూతూ మంత్రంగా ఉందని, దీనిపై తాము హైకోర్టును ఆశ్రయిస్తామని తెలిపారు. జూబ్లీహిల్స్ ప్యాలెస్ నుంచి అందిన ఆదేశాలనే స్పీకర్ నిర్ణయంగా వెలువరించారని కల్వకుంట్ల సంజయ్ విమర్శించారు. స్పీకర్ నిర్ణయంపై న్యాయపోరాటంతోనే తమకు న్యాయం జరుగుతుందని ఆ బీఆర్‌ఎస్ చెబుతోంది.

## స్పీకర్ నోటీసులకు కడియం సమాధానం

స్పీకర్ గడ్డం ప్రసాద్ ఇచ్చిన నోటీసులకు స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పందించారు. తాను బీఆర్‌ఎస్ పార్టీ సభ్యునిగానే ఉన్నానని, తాను కాంగ్రెస్ సభ్యత్వం తీసుకోలేదని స్పీకర్‌కు లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు. ఆయన ఇచ్చిన సమాధానాన్ని స్పీకర్ ఎదుట అనర్హత పిటిషన్ దాఖలు చేసిన కేపీ వివేకానందకు అందజేశారు. కడియం ఇచ్చిన సమాధానాలపై ఈ నెల 19లోగా అభ్యంతరాలు ఉంటే వ్యక్తం చేయాలని స్పీకర్ గడువు విధించినట్లు సమాచారం. కడియంపై విచారణకు సంబంధించిన ప్రక్రియ కొనసాగుతోందని చెప్పేందుకు చివరి నిమిషంలో ఆయన సమాధానాన్ని అందజేశారని బీఆర్‌ఎస్ ఆరోపించింది. పార్టీ ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న మరో ముగ్గురు ఎమ్మెల్యేలపై దాఖలైన పిటిషన్లపై స్పీకర్ గురువారం నిర్ణయం ప్రకటించే అవకాశముంది. పోచారం శ్రీనివాస్‌రెడ్డి, కాలె యాదయ్య, డాక్టర్ సంజయ్ (జగిత్యాల)పై దాఖలైన పిటిషన్లపై విచారణ ఇదివరకే పూర్తయింది. ఈ నేపథ్యంలో గురువారం ఆ ముగ్గురిపై దాఖలైన పిటిషన్లపై నిర్ణయం ప్రకటించే అవకాశముంది.

# ఢిల్లీలోనే సీఎం రేవంత్ మకాం

(మొదటిపేజీ తరువాయి)

కూడా భేటీ అయ్యారు. ఇక మంగళవారంనాడు సోనియాగాంధీ, ఇద్దరు కేంద్ర మంత్రులతో కూడా సమావేశమయ్యారు. అంతవరకు బాగానే ఉన్నా? సీఎం ఇన్ని రోజులు ఢిల్లీలో ఉండటం మీదనే రకరకాల అనుమానాలు, చర్చలు వస్తున్నాయి. వాస్తవానికి సోమవారం ఉదయమే ఆయన హైదరాబాద్ తిరిగి వస్తారని అంతా భావించారు. అలా కాకుండా మూడు రోజులు ఢిల్లీలో మకాం వేశారంటే?ఏదో జరిగిపోతోందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. అయితే రాహుల్ కూడా అక్కడ లేడు. ఆయన జర్మనీ పర్యటనకు వెళ్లారు. సీఎం ఢిల్లీ టూర్‌కు ముందే మాట్లాడిన పీసీసీ అధ్యక్షుడు మహేష్‌గౌడ్ క్యాబినెట్ పునర్ వ్యవస్థీకరణకు కసరత్తు జరుగుతోందని ప్రకటించారు. దీంతో ఆ విషయమై సీరియస్‌గా వర్కౌట్ చేయడం కోసమే ముఖ్యమంత్రి ఇన్నాళ్ళు ఢిల్లీలో ఉన్నారా అన్నది కూడా అనుమానమే. ఇదే అయితే రాహుల్ ఉంటేనే ఇది ముందుకు సాగుతుంది. అదే సమయంలో మరిన్ని అనుమానాలు కూడా ఉన్నాయి . హైదరాబాద్ రవీంద్రభారతిలో సోమవారం నాడు దివంగత గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహావిష్కరణ జరిగింది. ఆ కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి వస్తున్నట్టు చెప్పారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం మూడు గంటల దాకా ఇదే మాట వినిపించింది. ఎస్పీ బాలు విగ్రహాన్ని సీఎం ఆవిష్కరిస్తారని అనుకున్నా కానీ జరగలేదు. రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, తెలంగాణ



బీజేపీ అధ్యక్షుడు రామచందర్‌రావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ క్రమంలో సీఎం రాకపోవడానికి.. ఢిల్లీ మీటింగ్స్‌కు మించిన ప్రత్యేక కారణాలు వేరే ఉన్నాయా అన్న అనుమానాలు వస్తున్నాయి. ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహాన్ని రవీంద్రభారతిలో పెట్టడాన్ని వ్యతిరేకించారు కొందరు తెలంగాణ కవులు. రాష్ట్ర గీతంగా ఉన్న జయ జయ జయహే తెలంగాణ పాటను అప్పట్లో పాడటానికి ఎస్పీబీ నిరాకరించారని, అలాంటి గాయకుడి విగ్రహం ఇక్కడ ఎందుకంటూ.. పృథ్వీ లాంటి తెలంగాణా ఉద్యమకారులు అభ్యంతరం చెప్పారు. ఇది మెల్లిగా పెరిగి వివాదాస్పద స్థాయికి చేరుకుంది. అందుకే ఢిల్లీలో ఉన్న సీఎం రేవంత్ విగ్రహావిష్కరణకు దుమ్మా కొట్టారన్నది కొందరి విశ్లేషణ. రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రి శ్రీధర్ బాబును పంపించి తాను మాత్రం కావాలనే ఢిల్లీలో పార్టీ పెద్దలు, కేంద్ర మంత్రులతో షెడ్యూల్ పెట్టుకున్నారని అనుమానించే వాళ్ళు సైతం ఉన్నారు. మంగళవారంనాడు ఢిల్లీలో బిజీ షెడ్యూల్‌లోనే ఉన్నారు సీఎం. పార్టీ పెద్ద సోనియాగాంధీతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ని కలిసి రాష్ట్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకు సహకరించమని విజ్ఞప్తి చేశారు. మొత్తం 105 స్కూల్స్ పెట్టాలనుకుంటున్నందున వీటి కోసం తీసుకునే రుణాలను ఎఫ్ఆర్బీఎం నుంచి మినహాయించాలని నిర్మలను కోరారు సీఎం. తర్వాత కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కలిసి రాష్ట్రంలో ఐఐఎం ఏర్పాటుకు కావాల్సిన 200 ఎకరాల భూమిని గుర్తించామని చెప్పారు. అనుమతులు మంజూరు చేస్తే అవసరమైన వసతులు కల్పిస్తామని కూడా వివరించారు. ఇకపోతే బుధవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్‌కు వచ్చారు. ఆమెకు డిప్యూటి సిఎం భట్టి స్వాగతం పలికారు. షెడ్యూల్ ప్రకారం సిఎం రేవంత్ రెడ్డి స్వాగతించాలి. కానీ ఢిల్లీలోనే ఉండిపోవడంతో రాలేకపోయారు. ఎవరి అనుమానాలు ఎలా ఉన్నా.. ఈ మూడ్రోజులు అక్కడే ఎందుకు మకాం వేశారన్న దానిపై అనుమానాలు కలుగుతూనే ఉన్నాయి.

# అసెంబ్లీ సాక్షిగా ప్రజాస్వామ్యం ఖూనీ

(మొదటిపేజీ తరువాయి)

సీఎం రేవంత్ పార్టీ ఫిరాయింపులకు తెరతీసిన నాటి నుంచి నేటి స్పీకర్ నిర్ణయం వరకూ కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని అడుగడుగునా అపహాస్యం చేస్తూనే ఉందని కేటీఆర్ విమర్శించారు. అభివృద్ధి కోసం పార్టీ మారినట్టు సాక్షాత్తు ఫిరాయింపు ఎమ్మెల్యేలే అనేక సార్లు ప్రకటించినా వారిని కాపాడటం రాహుల్ రెండు నాల్కల ధోరణికి నిదర్శనమని అన్నారు. కేవలం ఫోటోలకు ఫోజులిచ్చేందుకు చేతిలో రాజ్యాంగాన్ని పట్టుకుని తిరిగితే సరిపోదని.. తండ్రి చేసిన చట్టాన్నే గౌరవించలేని అసమర్థ నాయకుడిగా రాహుల్ గాంధీ చరిత్రలో మిగిలిపోతారని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెండేళ్ల పాలనా వైఫల్యాలపై పంచాయతీ ఎన్నికల్లో పల్లెపల్లెనా వెల్లువెత్తుతున్న ప్రజావ్యతిరేకతకు భయపడే కాంగ్రెస్ పార్టీ బై ఎలక్షన్స్ అంటే జంకుతోందని కేటీఆర్ అన్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై చర్య తీసుకోకుండా వెనకడుగు వేయడానికి ప్రధాన కారణం ఇదేనని తెలంగాణ సమాజానికి స్పష్టంగా అర్థమైపోయిందని విమర్శించారు. గోడ దూకిన బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలను తాత్కాలికంగా కాపాడినట్టు కాంగ్రెస్ అనుకున్నా.. ప్రజాక్షేత్రంలో వారిని ఎమ్మెల్యే పదవికి అనర్హులుగా ఆయా నియోజకవర్గాల ప్రజలు ఎప్పుడో ప్రకటించేశారని తెలిపారు. ఈ వ్యవహారంపై మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో రాజ్యాంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తుంగలో తొక్కారని ఆరోపించారు. సేవ్ ది కానిస్టిట్యూషన్ అంటూ రాహుల్ గాంధీ ఢిల్లీలో ఉపన్యాసాలు ఇస్తారని.. కానీ ఆచరణలో మాత్రం ఆ నినాదం మాటలకే పరిమితమైందని ఆరోపించారు. ఆచరణలో రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ప్రజలు స్పష్టంగా గమనిస్తున్నారని చెప్పారు. ప్రజాస్వామ్య సూత్రాలను తీవ్రంగా దెబ్బతీసిన ఈ ఘటనలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడింది. పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో రాజ్యాంగం స్పష్టంగా నిర్దేశించిన యాంటీ–డిఫెక్షన్ నియమాలను పూర్తిగా పక్కన పెట్టి.. అధికార పార్టీకి అనుకూలంగా నిర్ణయం తీసుకోవడం. ఇది రాజ్యాంగాన్ని కాలరాయడమే. ఇది ఎంతో సిగ్గుచేటు.

ప్రజాస్వామ్యానికి చెరగని మచ్చ అని అన్నారు. స్పీకర్ తీసుకున్న నిర్ణయం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అని మాజీ ఎంపి వినోద్ కుమార్ అన్నారు. స్వయంగా ఎమ్మెల్యేలు నియోజకవర్గంలో అభివృద్ధి కోసం పార్టీ మారినట్లు చెప్పారు. కానీ ఇవాళ స్పీకర్ మాత్రం పార్టీ మారలేదు అని చెప్పడం ఎంత వరకు కరెక్ట్. 10వ షెడ్యూల్‌లో రాజ్యాంగ సవరణ చేయాలి. పార్లమెంట్‌లో వెంటనే పార్టీ ఫిరాయింపులపై ప్రత్యేక చట్టం చేయాలని డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్‌దే ఆధిక్యం



(మొదటిపేజీ తరువాయి)

ఎన్నికలు జరిగిన పంచాయతీల్లో మూడో వంతు స్థానాల్లో తాము బలపరిచిన అభ్యర్థులు సర్పంచ్‌లుగా విజయం సాధించడం.. ప్రభుత్వ పనితీరుపై, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజల నుంచి వచ్చిన స్పందనగా అధికార పార్టీ నాయకులు అభివర్ణిస్తున్నారు. ఈ విజయం తమ బాధ్యతను మరింత పెంచిందని చెబుతున్నారు. అయితే అధికార పార్టీ అరాచకాలు, అధికార దుర్వినియోగాన్ని తట్టుకుని తాము బలపరిచిన అభ్యర్థులు గణనీయమైన స్థానాల్లో విజయం సాధించారని, ఇది ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకతను తెలియచేస్తోందని విపక్ష బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు వ్యాఖ్యానిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో తమ పార్టీ మరింత జోరు కొనసాగిస్తుందని విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. ఇక తొలిసారిగా వందల సంఖ్యలో పంచాయతీల్లో పాగా వేయడంపై బీజేపీ సంతృప్తి వ్యక్తం చేస్తోంది. అదే సమయంలో మరిన్ని స్థానాలు గెలిస్తే బావుండునన్న అభిప్రాయం కొందరు నేతలు వ్యక్తం చేస్తున్నారు.

## 1205 పంచాయతీలు ఏకగ్రీవం

రాష్ట్ర వ్యాప్తంగా మూడు విడతల్లో 12,728 గ్రామపంచాయతీలకు గాను ఏకగ్రీవాలు 1205 పంచాయతీలు, నామినేషన్లు వేయని పంచాయతీలు 21, కోర్టు స్టేలతో ఎన్నికలు జరగని 5 స్థానాలను మినహాయిస్తే 11,497 గ్రామాలకు ఎన్నికలు జరిగాయి. ఇందులో అధికార కాంగ్రెస్ పార్టీ మద్దతునిచ్చిన అభ్యర్థులు 7135 పంచాయతీల్లో విజయం సాధించారు. ఇక ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్‌ఎస్ మద్దతిచ్చిన అభ్యర్థులు 3508 పంచాయతీల్లో గెలుపొందగా, బీజేపీ దాదాపు 674 గ్రామాల్లో పాగా వేసింది. ఇలావుండగా.. ఈ ఎన్నికల్లో స్వతంత్రులు, లెఫ్ట్ పార్టీల అభ్యర్థులు తమ సత్తా చాటారు. మూడు ప్రధాన రాజకీయ పార్టీలను ధీటుగా ఎదుర్కొని 1385 స్థానాల్లో విజయ కేతనం ఎగురవేశారు.

# ఢిల్లీ కాలుష్యంపై మరోమారు సుప్రీం సీరియస్

(మొదటిపేజీ తరువాయి)

రావాలంటేనే హడలెత్తిపోతున్నారు. నగర వాసులు ఆందోళనలు చేపడుతున్నారు. ఇంకోవైపు పార్లమెంట్ వేదికగా విపక్ష నాయకులు కూడా పోరాటం చేస్తున్నారు. అయినా కూడా సమస్యకు పరిష్కారం దొరకడం లేదు. తాజాగా ఈ వ్యవహారంపై దేశ సర్వోన్నత న్యాయస్థానం కూడా సీరియస్ అయింది. కాలుష్యాన్ని నియంత్రించడానికి అధికారులు ఇప్పటి వరకు తీసుకున్న చర్యలు పూర్తిగా విఫలమయ్యాయంటూ మందలించింది. టోల్ ప్లాజాల దగ్గర ట్రాఫిక్ రద్దీ, పెరుగుతున్న వాయు కాలుష్యానికి తీవ్రమైన ఆందోళన కలిగించే అంశాలుగా పేర్కొంది. తక్షణమే టోల్ ప్లాజాలను మూసేయాలని ఆదేశించింది. తాత్కాలిక నష్టాలను పౌర సంస్థతో భర్తీ చేసుకోవచ్చని సూచించింది. కాలుష్య నియంత్రణ కోసం తాత్కాలిక లేదా స్వల్ప కాలిక చర్యలు కాకుండా దీర్ఘకాలిక ప్రణాళిక అవసరం అని భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది. ఢిల్లీ ప్రభుత్వం పాఠశాలలను మూసివేయడం, ఆన్‌లైన్ తరగతులను అనుమతించడంపై సవాళ్లు సహా పిల్లలపై కాలుష్యం ప్రభావంపై దాఖలైన పిటిషన్లను విచారించిన కోర్టు.. జోక్యం చేసుకోవడానికి నిరాకరించింది. ఇటువంటి చర్యలు తాత్కాలిక ఉపశమనం కల్పించడానికి ఉద్దేశించిన మధ్యంతర విధాన నిర్ణయాలు అని పేర్కొంది. శీతాకాలంలో పాఠశాలలు 10 నుంచి 15 రోజులు మూసివేయబడ తాయని ధర్మాసనం తెలిపింది. ఏ కారణంతోనైనా ఎటువంటి బలవంతపు చర్యలు తీసుకోకూడదని ధర్మాసనం పేర్కొంది. ఢిల్లీ ప్రభుత్వం తరపున హాజరైన అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటి మాట్లాడుతూ.. పాత వాహనాలు కాలుష్య స్థాయిలను మరింత దిగజారుస్తున్నాయని తెలిపారు.

## జిహెచ్ఎంసి

# వార్డుల డీలిమిటేషన్

(మొదటిపేజీ తరువాయి)

దగ్గరపడటంతో రెండు రోజులు సరిపోతాయని హైకోర్టు పేర్కొంది. అదనంగా, వార్డుల వారీగా జనాభా సంఖ్యతో పాటు మ్యాప్‌లను 24 గంటల్లోపు పబ్లిక్ డొమైన్‌లో ఉంచాలని జీహెచ్‌ఎంసీకి ఆదేశించింది. ఇది ప్రజలు అభ్యంతరాలు సమర్పించడానికి సహాయపడుతుందని కోర్టు అభిప్రాయపడింది. సెన్సస్ కమిషనర్ ఇచ్చిన డిసెంబర్ 31 డెడ్‌లైన్ గురించి అడ్వకేట్ జనరల్ వాదనలు వినిపించారు. జీహెచ్‌ఎంసీ పరిధిని విస్తరించి 150 నుంచి 300 వార్డులకు పెంచుతూ డిసెంబర్ 9న ప్రాథమిక నోటిఫికేషన్ జారీ అయింది. దీనిపై వెల్లువలా అభ్యంతరాలు వస్తున్న నేపథ్యంలో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. పక్రియలో పారదర్శకత లేకపోవడం, సరిహద్దులు అశాస్త్రీయంగా ఉండటం వంటి ఆరోపణలు ఉన్నాయి. ఈ ఆదేశాలతో డీలిమిటేషన్ పక్రియ మరింత పారదర్శకంగా సాగే అవకాశం ఉంది. ప్రజలు తమ అభ్యంతరాలు సమర్పించుకోవడానికి అదనపు సమయం లభించింది. ముఖ్యంగా అసెంబ్లీ నియోజకవర్గాలు, పార్లమెంట్ స్థానాలు, మున్సిపల్ వార్డులు వంటి ఎన్నికల యూనిట్ల సరిహద్దులను జనాభా మార్పుల ఆధారంగా సర్దుబాటు చేయడం చేస్తారు. జనాభా పెరిగితే లేదా తగ్గితే, ప్రతి ఎన్నికల ప్రాంతంలో ఓటర్ల సంఖ్య సమానంగా ఉండేలా చూడటం,ఒక వార్డులో జనాభా చాలా పెరిగితే, దాన్ని రెండు వార్డులుగా విభజించి సరిహద్దులు మార్చడం చేస్తారు.



# అమెరికా ఫోన్‌లో ఏముంది?..

(మొదటిపేజీ తరువాయి)


నంబర్లు మావోయిస్టుల ఖాతాలో పెట్టి రివ్యూ కమిటీ నుంచి ట్యాపింగ్‌కు అనుమతి పొందిన నేపథ్యంలో అలా ఎందుకు చేశారు? ప్రముఖుల ఫోన్ నంబర్లు పెట్టమని ఎవరైనా చెప్పారా? మీరే నిర్ణయం తీసుకున్నారా? మావోయిస్టుల పేరుతో రాజకీయ నాయకుల ఫోన్ నెంబర్లు పెట్టమని ఎవరు చెప్పారు? అని సిట్ ప్రశ్నిస్తోంది. అయితే డేటా డిలీట్ పై పొంతనలేని సమాధానాలు చెబుతున్నట్లు తెలుస్తోంది. అమెరికాలో ఉన్న ఐఫోన్ లో క్లౌడ్ డేటా ఓపెన్ చేసినట్లు,ఫోన్ అమెరికాలో ఎందుకు వదిలేసి వచ్చినట్లు? అంటూ రాజకీయ ప్రముఖుల సీడీఆర్ డేటాతో ప్రభాకర్‌ని సిట్ ప్రశ్నించింది. ఎందుకు ట్రేస్ చేయాల్సి వచ్చింది. గత ప్రభుత్వ అమాత్యుల పాత్ర ఉందా? అని ప్రశ్నించగా ఆ మాటలు దాటవేస్తూ.. విచారణకు ప్రభాకర్ రావు ఇబ్బందులు పెడుతున్నట్టు సమాచారం. ప్రభాకర్ రావు 5ఐ క్లౌడ్, 5జిమెయిల్ ఖాతాల్లో ఉన్న డేటాపై సిట్ దర్యాప్తు చేసింది. గతంలో నాలుగు జీమెయిల్ ఖాతాలు, ఐక్లౌడ్ 2 అకౌంటల పాస్‌వర్డ్ ఇవ్వడంతో డేటా కనిపించకుండా ఉండటంతో సిట్ వాటిని ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌కి పంపింది. దానితో సిట్ ఎఫ్ఎస్ఎల్ డేటా ఆధారంగా ప్రశ్నిస్తున్నట్టు. మరోవైపు సింక్ అయిన డేటా యాపిల్, జిమెయిల్ కంపెనీల నుండి సిట్ అధికారులు సమాచారం సేకరిస్తున్నారు. ఆ డేటాతో పాటు విచారణలో ప్రభాకర్ నోరు మెదిపితే కీలకమైన ఆధారాలు సిట్‌కు లభించనున్నాయి. అయితే తన వ్యక్తిగత సమాచారం మాత్రమే డివైస్ నుండి తొలిగించానని ప్రభాకర్ రావు సిట్‌కు తెలిపారు.ప్రభాకర్ రావు వాగ్మూలంపై వాస్తవం ఎంత అనేది జీమెయిల్,యాపిల్ కంపెనీల డేటాతో ముడిపడి ఉంది.

# మాయ చేస్తోన్న బంగారం, వెండి

## అనూహ్యంగా ధరల్లో భారీ పెరుగుదల



**న్యూఢిల్లీ, డిసెంబర్ 17:** బంగారం, వెండి ధరల ర్యాలీ మళ్లీ మొదలైంది. మంగళవారం కాస్తంత తగ్గినట్టు అనిపించిన బంగారం, వెండి ధరలు బుధవారం ట్రేడింగ్ ప్రారంభం కాగానే ఆకాశాన్ని తాకాయి. పేదల బంగారంగా పేరుపడ్డ వెండి ధర వేగంగా పెరగడం చూసి జనాలు హడలిపోతున్నారు. గుడ్‌రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, బుధవారం ఉదయం 11.00 గంటలకు భారత్‌లో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.1,34,510కు చేరుకుంది. నిన్నటి ముగింపు ధరతో పోలిస్తే ఇది రూ.650 అధికం. ఇక 22 క్యారెట్ ఆర్నమెంటల్ పసిడి ధర కూడా రూ.600 మేర పెరిగి 1,23,300కు చేరుకుంది. వెండి ధర మాత్రం సామాన్యులను హడలెత్తించే స్థాయిలో పెరిగింది. ట్రేడింగ్ మొదలైన గంటల వ్యవధిలోనే ఏకంగా రూ.8900 మేర పెరిగి రూ.2,08,000కు చేరుకుంది. చెన్నైలో 24 క్యారెట్ పసిడి (10 గ్రాములు) ధర గరిష్ఠంగా రూ.1,35,280కు చేరుకుంది. హైదరాబాద్, విజయవాడల్లో కూడా ఇదే రేటు కొనసాగుతోంది. ఇక 22 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర చెన్నైలో రూ.1,24,000గా హైదరాబాద్, విజయవాడల్లో రూ.1,23,300గా ఉంది. కిలో వెండి ధర చెన్నైలో అత్యధికంగా రూ.2,22,000కు చేరుకుంది. హైదరాబాద్, విజయవాడల్లో కూడా ధర ఇదే రేంజ్‌లో కొనసాగుతోంది. బుధవారం ట్రేడింగ్‌లో ఇప్పటివరకూ బంగారం ధరలు అర శాతం మేర పెరగ్గా వెండి ఏకంగా 4 శాతం మేర పెరిగిందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. అమెరికాలో నిరుద్యోగిత పెరుగుతుండటంతో ఫెడ్ రేట్ కోత మళ్లీ ఉంటుందన్న అంచనాలు, ఇతర సానుకూల భౌగోళిక రాజకీయ అంశాలు ధరలకు రెక్కలొచ్చేలా చేశాయి.






## 134 కోట్ల మంది ఆధార్ డేటా సేఫ్

### పార్లమెంట్‌కు తెలిపిన కేంద్రం

**ఢిల్లీ:** భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ డేటా బేస్ నుంచి ఆధార్‌కార్డు హోల్డర్ల డేటా దుర్వినియోగం జరగలేదని కేంద్రం స్పష్టంచేసింది. అధునాతన భద్రతా చర్యల కారణంగా పౌరుల ఆధార్ డేటా సురక్షితంగా ఉందని కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌కు వెల్లడించింది. ఈ మేరకు కేంద్ర ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద లోక్‌సభలో ఓ ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. "ప్రపంచంలోనే అతిపెద్ద బయోమెట్రిక్ గుర్తింపు వ్యవస్థ అయిన ఉడాయ్‌లో సుమారు 134 కోట్ల మంది ఆధార్ హోల్డర్లు ఉన్నారు. ఇప్పటి వరకు 16వేల కోట్ల అథంటికేషన్ లావాదేవీలు జరిగాయి" అని కేంద్రమంత్రి తన సమాధానంలో వెల్లడించారు. బలమైన సాంకేతిక, సంస్థాగత భద్రతా చర్యల కారణంగా ఆధార్ డేటా సురక్షితంగా ఉందని తెలిపారు. ఆధార్ డేటా భద్రతకు ఉడాయ్.. డిఫెన్స్–ఇన్– డెప్త్ విధానాన్ని అనుసరిస్తూ బహుళ అంచెల భద్రతా వ్యవస్థను అమలు చేస్తోందన్నారు. ఇందులో ఒక లేయర్ దెబ్బతిన్నా.. మిగిలినవి డేటాకు రక్షణ కల్పిస్తాయని చెప్పారు. ఆధార్ డేటా బదిలీ, స్టోరేజీ సమయంలో అధునాతన ఎన్‌క్రిప్షన్ టెక్నాలజీని వినియోగిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. నేషనల్ క్రిటికల్ ఇన్ఫర్మేషన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రొటెక్షన్ సెంటర్ పర్యవేక్షణలో ఆధార్ వ్యవస్థ సురక్షితంగా ఉందని తెలిపారు. ఇది ఎప్పటికప్పుడు ఆధార్ సైబర్ సెక్యూరిటీకి సంబంధించి సూచనలు చేస్తుంటుందని పేర్కొన్నారు. దీనికితోడు స్వతంత్ర ఆడిట్ ఏజెన్సీలు కూడా ఆధార్ ఎకోసిస్టమ్‌ను నిరంతరం పర్యవేక్షిస్తున్నాయని తెలిపారు.

## భారత్‌లో ఫుట్‌బాల్‌కు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఆశిస్తున్నా : మెస్సి



అర్జెంటీనా ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సి భారత్‌లో ఫుట్‌బాల్‌కు మంచి భవిష్యత్తు ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశాడు. అలాగే భారత్‌లో తనకు అందిన ఆతిథ్యానికి కృతజ్ఞతలు తెలిపాడు. మెస్సి మూడు రోజులు భారత్‌లో పర్యటించిన విషయం తెలిసిందే. ఇందులోభాగంగా.. కోల్‌కతా, హైదరాబాద్, ముంబయి, దిల్లీలో అభిమానులను పలకరించాడు. చివరగా.. అనంత్ అంబానీ జామ్‌నగర్‌లో నెలకొల్పిన వంతారా వన్యమృగ సంరక్షణ కేంద్రాన్ని సందర్శించాడు. ఈ కార్యక్రమంలో మెస్సితో పాటు అతడి సహచరుడు రోడ్రిగో డి పాల్, ఉరుగ్వే స్టార్ లూయిస్ సువారెజ్ పాల్గొన్నారు. అనంతరం మెస్సి బృందం భారత్ నుంచి పయనమైంది. భారత్‌లో తన పర్యటనకు సంబంధించిన సంక్షిప్త వీడియోను ఇన్‌స్టాగ్రామ్ వేదికగా అతడు కొన్ని గంటల క్రితం పోస్ట్ చేశాడు. దానికి అభిమానుల నుంచి పెద్దఎత్తున స్పందన వస్తోంది. లైక్‌లు, కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. 'దిల్లీ, ముంబయి, హైదరాబాద్, కోల్‌కతాలో పర్యటన అద్భుతం. చక్కటి ఆతిథ్యం అందించిన మీ అందరికీ కృతజ్ఞతలు. నా మీద మీరు చూపిన ప్రేమకు ధన్యవాదాలు. భారత్‌లో ఫుట్‌బాల్‌కు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఆశిస్తున్నా' అని మెస్సి పేర్కొన్నాడు.



## భారత్, సౌతాఫ్రికా నాలుగో టీ20

### టాస్ పడకుండానే మ్యాచ్ రద్దు



భారత్, సౌతాఫ్రికా మధ్య లఖ్‌నవూ వేదికగా జరగాల్సిన నాలుగో టీ20 మ్యాచ్ రద్దయింది. ఎకానా స్టేడియం పరిసర ప్రాంతాల్లో పొగమంచు ప్రభావం అధికంగా ఉండటంతో కనీసం టాస్ వేయకుండానే మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. షెడ్యూల్ ప్రకారం సాయంత్రం 6.30 గంటలకు టాస్ వేయాల్సింది. పొగమంచు ప్రభావం తగ్గుతుందేమోనని రాత్రి 9.30 గంటల వరకు వేచి చూశారు. ఈ మధ్యలో ఆరుసార్లు అంపైర్లు మైదానంలోకి వచ్చి పరిస్థితిని పరిశీలించారు. కానీ, పరిస్థితిలో మార్పు కనిపించకపోవడంతో మ్యాచ్‌ను రద్దు చేస్తునట్లు ప్రకటించారు. సిరీస్‌లో చివరి (ఐదో) టీ20 శుక్రవారం (డిసెంబర్ 19న) అహ్మదాబాద్‌లో జరగనుంది. ప్రస్తుతం సిరీస్‌లో భారత్ 2–1తో ఆధిక్యంలో ఉంది.





## వరుసగా మూడో రోజూ నష్టాల్లో సూచీలు

**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మళ్లీ నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్‌ల నుంచి మిశ్రమ సంకేతాలున్నా.. విదేశీ మదుపర్ల అమ్మకాలు, అమెరికాతో వాణిజ్య ఒప్పందం ఆలస్యం వంటివి మన మార్కెట్లపై ప్రభావం చూపాయి. ముఖ్యంగా మీడియా, రియాల్టీ, కన్జూమర్ డ్యూరబుల్ స్టాక్స్ అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. దీంతో సూచీలు వరుసగా మూడోరోజూ నష్టాలకే పరిమితమయ్యాయి. సెన్సెక్స్ ఉదయం 84,856.26 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 84,679.86) లాభాల్లో ప్రారంభమైంది. కానీ, ఎంతోసేపు ఆ ఆనందం నిలవలేదు. కాసేపటికే నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడేలో 84,415.98 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరకి 120.21 పాయింట్ల నష్టంతో 84,559.65 వద్ద ముగిసింది. నిఫ్టీ 41.55 పాయింట్ల నష్టంతో 25,818.55 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 90.37గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ట్రెంట్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, అదానీ పోర్ట్స్, బజాజ్ ఫిన్‌సర్వ్ షేర్లు ప్రధానంగా నష్టాలు చవిచూశాయి. ఎస్‌బీఐ, ఇన్ఫోసిస్, సన్‌ఫార్మా, టీసీఎస్, యాక్సిస్ బ్యాంక్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 60.34 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4320.20 వద్ద ట్రేడవుతోంది.

## అలెక్స్ కెరీ సెంచరీ..

### తొలి రోజు ఆసీస్ స్కోర్ 326/8



యాషెస్ సిరీస్‌లో భాగంగా అడిలైడ్ వేదికగా మూడో టెస్ట్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ తలపడుతున్నాయి. తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్ ప్రారంభించిన ఆస్ట్రేలియా తొలి రోజు ఆట ముగిసేసరికి 83 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 326 పరుగులు చేసింది. ఆసీస్ వికెట్ కీపర్ అలెక్స్ కెరీ అద్భుతమైన సెంచరీ (106బీ 143 బంతుల్లో, 8 ఫోర్లు, 1 సిక్స్) నమోదు చేశాడు. స్టీవ్‌స్మిత్ స్థానంలో అనూహ్యంగా జట్టులోకి వచ్చిన ఉస్మాన్ ఖవాజా (82బీ 126 బంతుల్లో, 10 ఫోర్లు) రాణించాడు. తనకు అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నాడు. జోస్ ఇంగ్లిష్ (32) ఫర్వాలేదనిపించాడు. ట్రావిస్ హెడ్ (10), జేక్ వెదర్లాడ్ (18), లబుషేన్ (19), కామెరూన్ గ్రీన్ (0), పాట్ కమిన్స్ (13) బ్యాటింగ్‌లో విఫలమయ్యారు. తొలి రోజు ఆట ముగిసే సమయానికి మిచెల్ స్టార్క్ 33లి (63 బంతుల్లో, 4 ఫోర్లు), నాథన్ లైయన్ 0లి (18 బంతుల్లో) పరుగులతో క్రీజులో ఉన్నారు. ఇంగ్లాండ్ బౌలర్లలో జోఫ్రా ఆర్చర్ 3, బ్రైడన్ కార్స్, విల్‌జాక్స్ తలో రెండు, జోష్ టంగ్ ఒక వికెట్ తీసుకున్నారు. అయిదు టెస్ట్‌ల ఈ యాషెస్ సిరీస్‌లో మొదటి రెండు మ్యాచ్‌లు గెలిచిన ఆస్ట్రేలియా జట్టు 2–0తో ముందంజలో ఉంది.

## టారిఫ్‌లను ఆయుధంగా మార్చేశారు : నిర్మలా సీతారామన్



**ఢిల్లీ:** ప్రపంచ వాణిజ్య ప్రస్తుత తీరుతెన్నులపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కీలక వ్యాఖ్యలు చేశారు. టారిఫ్‌లు, ఇతర మార్గాలను ఆయుధంగా మార్చేశారని ఆమె పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో భారత్ ఆచితూచి వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. మన ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసుకుంటే అదే మనల్ని కాపాడుతుందన్నారు. ఈ మేరకు టైమ్స్ నెట్‌వర్క్ నిర్వహించిన ఇండియా కాన్‌క్లేవ్ 2025లో ఆమె మాట్లాడారు. భారత్‌ను టారిఫ్ కింగ్ అన్నవారే వాటిని ఆయుధంగా మలుచుకుంటున్నారని నిర్మలా సీతారామన్ అన్నారు. నేరుగా పేరు ప్రస్తావించనప్పటికీ.. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌నుద్దేశించి ఈ వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది. భారత్‌పై అమెరికా పెద్దఎత్తున సుంకాలు విధించింది. ఇటీవల మెక్సికో సైతం భారత్‌పై సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించిన నేపథ్యంలో నిర్మలా సీతారామన్ నుంచి ఈ వ్యాఖ్యలు వెలువడ్డాయి. కేవలం భారత్ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా మనకు అదనపు ప్రయోజనం లభిస్తుందని మంత్రి అన్నారు. భారత్ మాత్రం ఏ రోజూ సుంకాలను ఆయుధంగా మలుచుకోవాలని అనుకోలేదని స్పష్టంచేశారు.

## ఐపీఎల్‌లో కార్తీక్ శర్మ జాక్‌పాట్

ఐపీఎల్ 2026 వేలంలో అన్‌క్యాప్డ్ వికెట్‌కీపర్ బ్యాటర్ కార్తీక్ శర్మ జాక్‌పాట్ కొట్టాడు. రాజస్థాన్‌కు చెందిన ఈ 19 ఏళ్ల కుర్రాడిని రూ.14.20 కోట్లకు చెన్నై సూపర్‌కింగ్స్ కొనుగోలు చేసింది. వేలంలో సీఎస్కే భారీ ధరకు దక్కించుకున్న అనంతరం ఈటీవీ భారత్.. కార్తీక్ శర్మ, అతని తండ్రి మనోజ్‌తో ముచ్చటించింది. తమ కుమారుడు ఐపీఎల్‌లో ఆడనుండటంపై కార్తీక్ తండ్రి సంతోషం వ్యక్తం చేశారు. ట్యూషన్లు చెప్పి కుటుంబాన్ని పోషించిన మనోజ్.. తన కుమారుడిని క్రికెటర్‌ని చేసే క్రమంలో చేసిన త్యాగాలను గుర్తు చేసుకున్నారు. కార్తీక్‌ది రాజస్థాన్‌లోని భరత్‌పూర్ సమీపంలోని దారాపూర్ గ్రామం. అతడి తండ్రి మనోజ్ మీడియం పేస్ బౌలర్. అతను క్రికెటర్ కావాలని ఎన్నో కలలు కన్నాడు. కానీ, భుజానికి తీవ్ర గాయం కావడంతో అతని కెరీర్ ముగిసింది. తాను చేయలేనిది తన పిల్లలు సాధించాలని మనోజ్ నిర్ణయించుకున్నారు. కార్తీక్‌తో రెండున్నరేళ్ల వయసులోనే క్రికెట్ ప్రాక్టీస్ మొదలు పెట్టించాడు. దాదాపు ఐదు సంవత్సరాల పాటు ఇంటి వద్ద శిక్షణ ఇచ్చి క్రికెట్ మెలకువలు నేర్పించారు. మెరుగైన కోచింగ్ కోసం తొలుత భరత్‌పూర్, ఆపై ఆగ్రాకు పంపించారు. ఆగ్రాలో భారత క్రికెటర్ దీపక్ చాహర్ తండ్రి లోకేంద్ర సింగ్ చాహర్ అకాడమీలో చేర్పించారు. అక్కడే కార్తీక్ పవర్ హిట్టింగ్, భారీ సిక్సర్లు కొట్టడంలో నైపుణ్యం సంపాదించాడని మనోజ్ శర్మ తెలిపారు. ఇంగ్లాండ్ మాజీ బ్యాటర్ కెవిన్ పీటర్సన్‌లా షాట్లు ఆడుతూ ఫేమస్ అయ్యాడు. దేశవాళీ క్రికెట్‌లో మెరుపులు ఐపీఎల్ ఫ్రాంఛైజీల దృష్టిని ఆకర్షించి భారీ ధర దక్కించుకున్నాడు.

## ధోనీ భాయ్‌కు ఎప్పటికీ రుణపడి ఉంటా

### పతిరన భావోద్వేగం



యువ క్రికెటర్లను ప్రోత్సహించడంలో 'కెప్టెన్' కూల్ ఎంఎస్ ధోనీ ముందుంటాడు. అలా అతడి దృష్టిలో పడిన యువ పేసర్ మతీశా పతిరన. శ్రీలంకకు చెందిన ఈ పేసర్‌కు ఐపీఎల్‌లో ధోనీ చాలా అవకాశాలు ఇప్పించాడు. చెన్నై సూపర్ కింగ్స్ జట్టు విజయాల్లో పతిరన కూడా కీలక పాత్ర పోషించాడు. ఇప్పుడు ఐపీఎల్ 2026 మినీ వేలంలో కోల్‌కతా నైట్ రైడర్స్‌కు వెళ్లిపోయాడు. పతిరనను కేకేఆర్ రూ. 18 కోట్లకు తీసుకుంది. ఈ క్రమంలో తనను ప్రోత్సహించిన ధోనీ, సీఎస్కేకు ధన్యవాదాలు తెలిపాడు. ధోనీ రుణాన్ని ఎప్పటికీ తీర్చుకోలేనని భావోద్వేగానికి గురవుతూ సోషల్ మీడియాలో పోస్టు పెట్టాడు. "యెల్లో జెర్సీని ధరించాలనే కోరిక కలిగిన ఓ పిల్లాడిగా వచ్చిన నాపై సీఎస్కే నమ్మకం ఉంచింది. నన్నొక కుటుంబ సభ్యుడిగా ఆదరించింది. 2022 నుంచి 2025 సీజన్ వరకూ ప్రతి క్షణం ఆస్వాదించా. క్రికెటర్‌గా, వ్యక్తిగా అద్భుతంగా మలిచిన ఫ్రాంచైజీ. నా చివరి సీజన్‌ను అద్భుతంగా ముగించాలని అనుకున్నా. చెన్నై తరఫున 50 వికెట్ల మైలురాయిని అందుకోవాలని భావించా. దురదృష్టవశాత్తూ అలా జరగలేదు. హృదయపూర్వకంగా నా కల కోసం శ్రమించా. నన్ను ముందుండి నడిపించిన ధోనీ భాయ్‌కి ఎప్పటికీ రుణపడి ఉంటా. మేనేజ్‌మెంట్ నన్ను చాలా నమ్మింది. ప్రతి విషయంలోనూ జట్టులోని సహచరులు సోదరులుగా మద్దతు ఇచ్చారు. ఒడుదొడుకుల్లో మద్దతుగా నిలిచిన సీఎస్కే ఫ్యాన్స్ ప్రేమను మరిచిపోలేను. చెన్నైకి నా హృదయంలో ప్రత్యేక స్థానం ఉంటుంది. దీనిని నా హోమ్‌గా భావిస్తా. సీఎస్కేకు ధన్యవాదాలు. ఇప్పుడు నేను కోల్‌కతా తరఫున కొత్త పేజీని ప్రారంభించబోతున్నా" అని పతిరన పోస్టు చేశాడు. నాలుగేళ్లపాటు చెన్నైకి ఆడిన పతిరన 32 మ్యాచుల్లో 47 వికెట్లు తీశాడు.



## దమానీని వెనక్కి నెట్టిన దీపిందర్..

### టాప్-3లో ఇండిగో వ్యవస్థాపకులు

**ముంబయి:** ప్రమఖ విమానయాన సంస్థ ఇండిగో వ్యవస్థాపకులు రాహుల్ భాటియా, రాకేశ్ గంగ్వాల్ హురున్ ఇండియా జాబితాలో తొలిసారి చోటు దక్కించుకున్నారు. స్వయంకృషిలో ఎదిగిన వ్యాపారవేత్తల జాబితాలో మూడో స్థానంలో నిలిచారు. వీరు నెలకొల్పిన ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ మార్కెట్ విలువ రూ.2.2 లక్షల కోట్లుగా హురున్ లెక్కగట్టింది. జొమాటో మాతృ సంస్థ ఎటెర్నల్ సీఈఓ దీపిందర్ గోయల్ ఈ జాబితాలో అగ్రస్థానంలో నిలిచారు. ఆయన స్థాపించిన ఎటర్నెల్ రూ.3.2 లక్షల కోట్ల మార్కెట్ విలువను సాధించింది. ఏడాదిలో 27 శాతం వృద్ధిని నమోదు చేసింది. దీంతో డీమార్ట్ అధినేత రాధాకృష్ణ దమానీని దీపిందర్ వెనక్కి నెట్టారు. ఇదే కాలంలో అవెన్యూ సూపర్ట్‌మార్ట్స్ మార్కెట్ విలువ 13 శాతం క్షీణించి రూ.3 లక్షల కోట్లకు పరిమితమైంది. ఈ మేరకు ఐడీఎఫ్‌సీ ఫస్ట్ ప్రైవేట్, హురున్ ఇండియా టాప్–200 వ్యాపారవేత్తల జాబితా, 2025ని విడుదల చేసింది.

www.rajamudranews.com
రాజముద్ర
ప్రతి అక్షరం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

## ఓటిటిలో ఆకట్టుకుంటున్న కాంత




మాలీవుడ్ స్టార్ దుల్కర్ సల్మాన్ టైటిల్ రోల్‌లో నటించిన చిత్రం కాంత . సెల్వమణి సెల్వరాజ్ డైరెక్షన్‌లో పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రం నవంబర్ 14న విడుదలైంది. తమిళంలో కాంత చిత్రానికి సాలిడ్ రెస్పాన్స్ వచ్చినప్పటికీ.. కోలీవుడ్ బాక్సాఫీస్ వద్ద తన ప్రభావాన్ని చూపించడంలో విఫలమైంది. తెలుగులో మాత్రం ఈ చిత్రాన్ని బోరింగ్‌గా ఫీలయ్యారు. ఈ మూవీ ఓటీటీలో మంచి రెస్పాన్స్ రాబట్టుకుంటోంది. ఇటీవలే పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం నెట్‌ఫ్లిక్స్‌లో పలు ప్రధాన భాషల్లో విడుదలైంది కాంత. తాజా అప్‌డేట్ ప్రకారం కాంత చిత్రానికి ఓపెనింగ్ వీకెండ్‌లో 1.1 మిలియన్ వ్యూస్‌తో అద్భుతమైన స్పందన వచ్చింది. ఓటీటీలో విడుదలైన ఫస్ట్ వీకెండ్‌లో 1 మిలియన్ వ్యూస్ అధిగమించిన 17వ కోలీవుడ్ సినిమాగా కూడా నిలిచింది కాంత. ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించగా.. సముద్రఖని, రానా కీలక పాత్రల్లో నటించారు. కాంత సినిమాకు దుల్కర్ సల్మాన్‌తోపాటు టాలీవుడ్ యాక్టర్ రానా దగ్గుబాటి వన్ ఆఫ్ ది ప్రొడ్యూసర్‌గా వ్యవహరించాడు.

## ప్రభాస్ అభిమానులకు గుడ్‌న్యూస్..

### 'రాజా సాబ్' ప్రీమియర్స్ ఎప్పుడంటే?



ప్రభాస్ అభిమానులకు శుభవార్త. వెండితెరపై తమ డార్లింగ్‌ను ఒకరోజు ముందుగానే వీక్షించనున్నారు. ప్రభాస్ కథానాయకుడిగా మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న హారర్ థ్రిల్లర్ 'ది రాజాసాబ్'. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ సంక్రాంతి కానుకగా జనవరి 9న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ క్రమంలో చిత్ర బృందం ప్రచార కార్యక్రమాలు మొదలు పెట్టింది. 'సహనా.. సహనా..' అంటూ సాగే పాటను బుధవారం విడుదల చేసింది. ఈ సందర్భంగా 'రాజా సాబ్' ప్రీమియర్స్ గురించి నిర్మాత టీజీ విశ్వప్రసాద్ అప్‌డేట్ ఇచ్చారు. జనవరి 8న స్పెషల్ ప్రీమియర్స్ వేయబోతున్నట్లు ప్రకటించారు. త్వరలోనే హైదరాబాద్ ఓపెన్ గ్రౌండ్స్‌లో 'ది రాజాసాబ్' ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహిస్తామని తెలిపారు. అందుకు సంబంధించిన తేదీని త్వరలో ప్రకటిస్తామన్నారు.

# వారణాసి సెట్స్‌కు వస్తా

### రాజమౌళితో హాలీవుడ్ దర్శకుడు జేమ్స్ కామెరూన్





'వారణాసి' మూవీ సెట్‌కు వచ్చి షూటింగ్ చూడవచ్చా? అని హాలీవుడ్ ప్రముఖ దర్శకుడు జేమ్స్ కామెరూన్ మన తెలుగు దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళిని కోరారు. కామెరూన్ దర్శకత్వంలో రూపొందిన విజువల్ వండర్ 'అవతార్'. ఇప్పటికే రెండు భాగాలు వచ్చిన ఈ మూవీ ఇప్పుడు ముచ్చటగా మూడో భాగం 'అవతార్: ఫైర్ అండ్ యాష్'డిసెంబరు 19న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా 'అవతార్' టీమ్ భారత్‌లో వినూత్నంగా ప్రచారానికి తెర తీసింది. దర్శక ధీరుడు ఎస్.ఎస్.రాజమౌళి సహా కొంత మంది సినీ ప్రముఖులకు 'అవతార్ 3'ని చూపించారు. అనంతరం జేమ్స్ కామెరూన్, రాజమౌళి వీడియో కాల్ ద్వారా మాట్లాడుకున్నారు. సినిమా మేకింగ్, పాత్రల తీరు తెన్నుల గురించి ఒకరితోనొకరు చర్చించుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియోను చిత్ర నిర్మాణ సంస్థ విడుదల చేసింది. ఈ సందర్భంగా 'వారణాసి' మూవీ ప్రస్తుత పరిస్థితి గురించి రాజమౌళిని కామెరూన్ అడిగి తెలుసుకున్నారు. ఏడాదిగా షూటింగ్ జరుగుతోందని, మరో ఏడెనిమిది నెలల పాటు షూటింగ్ ఉందని రాజమౌళి వివరించారు. 'వారణాసి' షూటింగ్, సెట్స్ చూడాలని ఉందన్న కామెరూన్.. 'వచ్చి చూడవచ్చా' అని అడిగారు. ఈ మాటతో రాజమౌళి తెగ సంబరపడిపోయారు. 'మీరు రావడం ఎంతో సంతోషకరమైన విషయం. మా 'వారణాసి' టీమ్ మాత్రమే కాదు. మొత్తం సినిమా ఇండస్ట్రీ థ్రిల్ అవుతుంది' అని రాజమౌళి అనగా, 'పులులతో ఏదైనా షూట్ ప్లాన్ చేస్తుంటే చెప్పు' అని కామెరూన్ సరదాగా అనడంతో నవ్వులు వెల్లివిరిశాయి. సెకండ్ యూనిట్‌కైనా కెమెరా పట్టుకుని తాను కొన్ని సీన్స్ తీస్తానని కామెరూన్ చెప్పడం గమనార్హం. ఈ సందర్భంగా ఎస్.ఎస్.రాజమౌళి మాట్లాడుతూ.. 'అందరి కంటే ముందు 'అవతార్: ఫైర్ అండ్ యాష్' చూడటం నిజంగా ఎంతో సంతోషంగా ఉంది. మూవీలో సీక్వెన్స్, విజువల్స్, పాత్రలు తీర్చిదిద్దిన విధానానికి హ్యాట్సాఫ్. మూవీ చూస్తున్నప్పుడు థియేటర్‌లో చిన్న పిల్లాడిలా అయిపోయాను. బయటకు వచ్చాక కూడా అవే ఆలోచనలు వెంటాడాయి. ముఖ్యంగా కథానాయకుడు జేక్ నైతికంగా డైలమాలో పడే సన్నివేశాలు, అతడు తీసుకునే నిర్ణయాలు ఇందులో మరింత అద్భుతంగా చూపించారు. ఇంతకు మించి ఎక్కువ మాట్లాడితే స్పాయిలర్ అవుతుంది. అవతార్ ఫ్రాంఛైజీ వెండితెరకు ఒక బెంచ్ మార్క్ అని కొనియాడారు.



## సోషల్‌మీడియా వాడుతున్న వారిని చేతులు జోడించి అభ్యర్థిస్తున్నా

### నటి శ్రీలీల

టెక్నాలజీతో జీవితాన్ని సరళతరం చేసుకోవాలి కానీ, ఇతరులకు ఇబ్బంది కలిగించేలా దాన్ని దుర్వినియోగం చేయకూడదని నటి శ్రీలీల అన్నారు. ఏఐ జనరేటెడ్ కంటెంట్‌ను ప్రోత్సహించవద్దని సోషల్‌మీడియా వినియోగిస్తున్న వారందరినీ అభ్యర్థించారు. 'నిజం చెప్పాలంటే ఇలా మాట్లాడటం నాకు అసౌకర్యంగా ఉంటుంది. కానీ, దీని వెనుక ఉన్న ఉద్దేశం నెరవేరుతుందని ఆశిస్తున్నా' అంటూ ఎక్స్ వేదిక పోస్ట్ పెట్టారు. "ప్రతి సోషల్‌మీడియా ఖాతాదారుడికి చేతులు జోడించి అభ్యర్థిస్తున్నా. ఏఐ సహాయంతో సృష్టించే చెత్తకు సపోర్ట్ చేయొద్దు. టెక్నాలజీని మంచి కోసం వినియోగించడం వేరు. అసభ్యత కోసం వాడటం వేరు. రెండింటికి మధ్య తేడా ఉంది. టెక్నాలజీ అభివృద్ధి చెందటం వల్ల జీవనం మరింత సులభమవ్వాలి. అంతేకానీ, క్లిష్టంగా మారకూడదని నా అభిప్రాయం. ప్రతి అమ్మాయి ఎవరో ఒకరికి కూతురు, మనవరాలు, సోదరి, స్నేహితురాలు, సహోద్యోగి అయి ఉంటారు. కళను తమ వృత్తిగా స్వీకరించి ఉండవచ్చు. ఇండస్ట్రీలో భాగస్వామి అయినందుకు సంతోషపడుతూ, రక్షణతో కూడిన వాతావరణం ఉందన్న నమ్మకాన్ని వారికి ఇవ్వాలి" "నాకున్న బిజీ షెడ్యూల్స్ కారణంగా ఆన్‌లైన్‌లో ఏం జరుగుతుందో తెలుసుకోలేకపోతున్నా. అలాంటి కొన్నింటిని నా శ్రేయోభిలాషులు నా దృష్టికి తీసుకొచ్చారు. వారికి ధన్యవాదాలు. చాలా విషయాలను పెద్దగా పట్టించుకోను. నాకంటూ ఒక ప్రపంచం ఉంది. అందులో జీవిస్తా. కానీ, నా దృష్టికి వచ్చిన ఈ విషయం మాత్రం నన్ను బాధించింది. నా తోటి నటీమణులు కూడా ఇలాంటి పరిస్థితే ఎదుర్కోవడం చూస్తున్నా. అందుకే నాతో పాటు, వారందరి తరఫున నేను మీ ముందుకు వచ్చా. ప్రేక్షకులపై నాకు గౌరవం, నమ్మకం ఉన్నాయి. అందుకే, మాకు అండగా నిలబడమని అభ్యర్థిస్తున్నా. ఇక్కడి నుంచి సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకుంటారు" అని శ్రీలీల పోస్ట్‌పెట్టారు. ప్రస్తుతం ఇది సామాజిక మధ్యమాల్లో వైరల్ అవుతోంది. పలువురు నెటిజన్లు ఆమెకు మద్దతుగా నిలుస్తూ కామెంట్లు పెడుతున్నారు. ఏఐ సాయంతో సృష్టిస్తున్న అసభ్య కంటెంట్‌ను ప్రోత్సహించవద్దని కోరుతున్నారు. ఇక సినిమాల విషయానికొస్తే ఇటీవల ఆమె 'మాస్ జాతర'తో ప్రేక్షకులను పలకరించారు. శివ కార్తికేయన్‌తో కలిసి ఆమె నటించిన 'పరాశక్తి' విడుదల కావాల్సి ఉంది. పవన్, హరీశ్ శంకర్ మూవీ 'ఉస్తాద్ భగత్ సింగ్' కూడా విడుదలకు సిద్ధమవుతోంది.



## రొమ్ము క్యాన్సర్ మహిళలకు శస్త్రచికిత్సలు

### సోనూసూద్ మరో బృహత్తర కార్యక్రమం

ఇప్పటికే ఎంతోమందికి సాయం చేసి సోనూసూద్ రియల్ లైఫ్ హీరో అనిపించుకున్నారు. ఆపదలో, కష్టాల్లో ఉన్న వారికి అండగా నిలుస్తున్నారు. తాజాగా మరోసారి ఆయన తన మంచి మనసును చాటుకున్నారు. తన ఫౌండేషన్ ద్వారా దేశంలో ఉన్న 500 మంది మహిళలకు రొమ్ము క్యాన్సర్ చికిత్స చేయించినట్లు వెల్లడించారు. దేశంలోని మహిళలకు రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కల్పించడంపై మరింత దృష్టిసారించినట్లు తెలిపారు. మొత్తం 500కి పైగా శస్త్రచికిత్సలు జరిగాయి. 500 మంది మహిళలను మేం కాపాడగలిగాం. వారంతా కొత్త జీవితాన్ని పొందారు. వారి కుటుంబాల్లో ఆనందం నింపినందుకు నేనెంతో సంతోషంగా ఉన్నాను. సమష్టి కృషి ద్వారా మాత్రమే ఇలాంటి గొప్ప పనులు జరుగుతాయని సోనూసూద్ తెలిపారు. వైద్యులకు కూడా ఆయన కృతజ్ఞతలు చెప్పారు. ఇది ప్రారంభం మాత్రమేనని భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు చేయడంలో తానెప్పుడూ ముందుంటానని ఆయన తెలిపారు. సోనూసూద్ గొప్ప మనసు చాటుకోవడం ఇదే తొలిసారి కాదు. కరోనా సమయం నుంచి ఆయన తరచూ ఇలాంటి పనులు చేస్తూనే ఉన్నారు. సినిమాల్లో విలన్ పాత్రల్లో నటించిన ఆయన లాక్‌డౌన్ కాలంలో వలస కూలీలను తన సొంత ఖర్చులతో సొంతూళ్లకు పంపించడం ద్వారా రియల్ హీరోగా జనం హృదయాల్లో చోటు దక్కించుకున్నారు. ఆ తర్వాత నుంచి సోషల్ మీడియా వేదికగా తన దృష్టికి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరిస్తూ వారికి సాయం చేస్తున్నారు.


## యువదర్శకుడు కెకె కన్నుమూత

టాలీవుడ్‌లో మరో విషాదం చోటుచేసుకుంది. యువ దర్శకుడు కిరణ్ కుమార్ (కేకే) బుధవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, పరిస్థితి విషమించడంతో కన్నుమూశారు. ఆయన మృతితో చిత్ర పరిశ్రమలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కిరణ్ కుమార్ దర్శకత్వంలో రూపొందిన తాజా చిత్రం 'కేజేక్యూ: కింగ్.. జాకీ.. క్వీన్' చిత్రం ప్రస్తుతం విడుదలకు సిద్ధంగా ఉంది. ఈ సినిమా షూటింగ్ పూర్తి చేసుకుని, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది. తన కలల ప్రాజెక్ట్ థియేటర్లలోకి రావడానికి ముందే దర్శకుడు మరణించడం చిత్ర బృందాన్ని మరియు అభిమానులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. కిరణ్ కుమార్ 2010లో కింగ్ నాగార్జున హీరోగా తెరకెక్కిన 'కేడి' సినిమాతో దర్శకుడిగా ఇండస్ట్రీకి పరిచయమయ్యారు. ఆ సినిమా అప్పట్లో స్టైలిష్ మేకింగ్‌తో అందరి దృష్టిని ఆకర్షించింది. కిరణ్ కుమార్ మృతి పట్ల టాలీవుడ్‌కు చెందిన పలువురు నటీనటులు, దర్శకులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. ఒక ప్రతిభావంతుడైన దర్శకుడిని కోల్పోవడం బాధాకరమని, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నారు.

## బాస్టియన్ రెస్టారెంట్‌పై కేసు

### హైకోర్టును ఆశ్రయించిన నటి శిల్పాశెట్టి

బాలీవుడ్ నటి శిల్పా శెట్టికి చెందిన ప్రముఖ రెస్టారెంట్ 'బాస్టియన్' బెంగళూరుపై కేసు నమోదైన విషయం తెలిసిందే. అనుమతించిన సమయం కంటే ఎక్కువసేపు కార్యకలాపాలు నిర్వహించడంతో పాటు, అర్ధరాత్రి పార్టీలకు అనుమతించి నిబంధనలు ఉల్లంఘించినందుకు గాను బెంగళూరు పోలీసులు ఈ రెస్టారెంట్‌పై కేసు నమోదు చేశారు. అయితే రెస్టారెంట్‌పై కేసు నమోదు చేయడంపై శిల్పశెట్టి తీవ్రంగా స్పందించింది. ఈ రెస్టారెంట్‌పై వచ్చిన వార్తలను శిల్పా శెట్టి ఖండిస్తూ.. బుధవారం సోషల్ మీడియా వేదికగా పోస్ట్ పెట్టింది. తమపై తమ రెస్టారెంట్‌పై వస్తున్న ఆరోపణలన్నీ పూర్తిగా నిరాధారమైనవని. కొందరూ కావాలనే తమ ప్రతిష్ఠను దెబ్బతీయడానికి ఈ వివాదానికి క్రిమినల్ రంగు పూస్తున్నారు. ఈ కేసును కొట్టివేయాలని కోరుతూ ఇప్పటికే తాము హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశాము. ప్రస్తుతం ఈ విషయం కోర్టు పరిధిలో ఉన్నందున మీడియా సంస్థలు సంయమనం పాటించాలని ఆమె కోరారు. తాము దర్యాప్తుకు పూర్తిస్థాయిలో సహకరిస్తున్నామని, దేశ న్యాయవ్యవస్థపై తమకు పూర్తి నమ్మకం ఉందని' శిల్పా శెట్టి పేర్కొన్నారు. బిజినెస్‌మెన్ రంజిత్ బింద్రా స్థాపించిన 'బాస్టియన్ హాస్పిటాలిటీ'లో 2019లో పెట్టుబడి పెట్టిన శిల్పా శెట్టికి ఇందులో 50 శాతం భాగస్వామ్యం ఉంది. బెంగళూరులో




అత్యంత ఖరీదైన పబ్‌లలో ఒకటిగా పేరొందిన బాస్టియన్, ఇప్పుడు వరుస వివాదాలతో వార్తల్లో నిలిచింది.

## మరో హిందీ మూవీలో తమన్నా

తెలుగు, తమిళం, హిందీతోపాటు పాన్ ఇండి యా స్థాయిలో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న భామల్లో టాప్‌లో ఉంటుంది తమన్నా భాటియా. ఈ ఏడాది తెలుగులో ఓదెల 2 చిత్రంలో లీడ్ రోల్‌లో నటించిన తమన్నా.. హిందీ రైడ్ 2లో కామియో రోల్‌లో మెరిసింది. తాజాగా మరో హిందీ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది తమన్నా. షాహిద్ కపూర్ నటిస్తోన్న తాజా ప్రాజెక్ట్ ఓ రోమియో చిత్రంలో వన్ ఆఫ్ ది లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ మూవీలో తృప్తి డిమ్రి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. విక్రాంత్ మస్సే, దిశా పటాని, నానా పటేకర్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. విశాల్ భరద్వాజ్ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీని సాజిద్ నడియాడ్‌వాలా నిర్మిస్తున్నా రు. బిగ్ బ్జడెట్ ఎంటర్‌టైనర్‌గా వస్తోన్న ఈ చిత్రం హిందీ నుంచి రాబోతున్న మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్టుల్లో ఒకటి కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఓ రోమియో షూటింగ్ పూర్తి చేసుకుంది. ఈ భామ ఖాతాలో ఇప్పటికే నాలుగు హిందీ సినిమాలుండగా.. షూటింగ్ దశలో ఉన్నాయి. మొత్తానికి బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టి టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది మిల్కీ బ్యూటీ.



Printed, Published and Owned by **RAVU RAJITHA**, Printed at **KAKATHIYA PRINTERS**, LN Colony, Uppal IDA, Uppal. **Editor: RAVU NAGI REDDY**. **RAJAMUDRA PUBLICATIONS**, Peerzadiguda, Medchal - Malkajigiri Dist. Telangana - 98, **RNI NO : TELTEL/2024/86684**, Contact No :98484 83466 9182474575, MAIL ID: rajaamudranews@gmail.com